# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 11-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:116 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ట్రంప్‌ను టార్గెట్ చేస్తాం..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇరాన్ నుంచి తీవ్రస్థాయిలో బెదిరింపులు ఎదురయ్యాయి. ఫ్లోరిడాలోని ఆయన నివాసంలో సన్‌బాత్ చేస్తున్న సమయంలో డ్రోన్‌తో దాడి చేసి లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు హెచ్చరించడం కలకలం రేపుతోంది. ఇటీవల ఇరాన్ అణుకేంద్రాలపై అమెరికా దాడులు చేసిన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఈ బెదిరింపులు రావడం ఆందోళన కలిగిస్తోంది.

## టాలీవుడ్‌లో కలకలం..

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఏకంగా 29 మంది సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, కంపెనీలపై మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కేసులు నమోదు చేసింది.




## ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లను
# వేగవంతం చేయాలి

### రాష్ట్ర వ్యాప్తంగా 5,691 మంది కార్మికులకు లబ్ధి

- చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం
- రుణమాఫీ కోసం రూ. 33 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- ప్రభుత్వ వస్త్రాల ఆర్డర్లను వేగవంతం చేయాలని తుమ్మల సూచన
- రుణమాఫీ నిధులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని, వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి
- హైదరాబాద్‌లో చేనేత జౌళి శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం
- రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్న మంత్రి

హైదరాబాద్,జూలై10,(నిజం చెపుతాం) చేనేత కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులను తక్షణమే వారి ఖాతాల్లో జమ చేయాలని, వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈరోజు హైదరాబాద్‌లో చేనేత జౌళి శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో చేనేత కార్మికుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలకు అవసరమైన వస్త్రాల కోసం సెప్టెంబర్ నెలలోపే ఆర్డర్లు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే అందిన ఆర్డర్లకు సంబంధించిన వస్త్రాలను వేగంగా పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అంతేకాకుండా, హైదరాబాద్‌లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని ఏడాదిలోగా యాదాద్రి జిల్లా పోచంపల్లికి శాశ్వతంగా తరలించాలని ఆదేశించారు. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి, 'మహిళా శక్తి' చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు.

## శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా
# పీటీఎం 2.0 కార్యక్రమం

### - మహిళలను కించపరిచే పదాలు వాడొద్దని లోకేశ్ పిలుపు




తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు భోజనం చేసిన ప్లేటును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా తీసి తన వినమ్రతను చాటుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఈ ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది.

- ముఖ్యమంత్రి చంద్రబాబు తిన్న ప్లేట్ ను స్వయంగా తీసిన మంత్రి నారా లోకేశ్
- పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సీఎం, మంత్రి సహపంక్తి భోజనం
- డాక్టర్ అవుతానన్న విద్యార్థినికి అండగా ఉంటానని లోకేష్ భరోసా
- ఇస్రో శాస్త్రవేత్త కావాలన్న మరో విద్యార్థినిని అభినందించిన మంత్రి

## ఇందిరమ్మ ఇళ్లలో ఎంపీలకు
# 40 శాతం కోటా ఇవ్వండి

### రేవంత్‌కు రఘునందన్ లేఖ



హైదరాబాద్,జూలై10,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పార్లమెంటు సభ్యులకు కూడా భాగస్వామ్యం కల్పించాలని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు 40 శాతం కోటా కేటాయించాలంటూ ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈరోజు ఓ లేఖ రాశారు. ఈ నిర్ణయం ద్వారా పేదలకు మరింత న్యాయం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఎమ్మెల్యేల మాదిరిగానే ఎంపీలు కూడా ప్రజల చేత నేరుగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులని రఘునందన్ రావు తన లేఖలో పేర్కొన్నారు. అందువల్ల, ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో తమకు కూడా అవకాశం కల్పించాలని కోరారు.

- లబ్ధిదారుల ఎంపికలో ఎంపీలకు 40 శాతం కోటా కేటాయించాలని రఘునందన్ వినతి
- పార్టీలకు అతీతంగా 17 మంది ఎంపీలకు ఈ అవకాశం కల్పించాలని సూచన
- దీనివల్ల లబ్ధిదారుల ఎంపిక మరింత పారదర్శకంగా ఉంటుందని వ్యాఖ్య



## హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో
# చేరిన కేసీఆర్

- వైద్యుల సూచన మేరకే ఆసుపత్రిలో అడ్మిట్
- కొనసాగుతున్న తదుపరి వైద్య పరీక్షలు
- ఇటీవలే చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన మాజీ ముఖ్యమంత్రి
- వారం రోజుల విశ్రాంతి అనంతరం మళ్లీ చేరిక

హైదరాబాద్,జూలై10,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ఆసుపత్రిలో చేరారు. వైద్యుల సూచన మేరకు గురువారం ఆయన హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు అవసరమైన పరీక్షలు నిర్వహిస్తున్నారు.ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్, చికిత్స అనంతరం ఈ నెల 5న డిశ్చార్జ్ అయ్యారు. ఆ సమయంలో రక్తంలో షుగర్, సోడియం స్థాయిలను పర్యవేక్షించేందుకు ఆయనకు వైద్యులు చికిత్స అందించారు.డిశ్చార్జ్ సమయంలో వారం రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని, ఆ తర్వాత తదుపరి పరీక్షల కోసం మళ్లీ రావాలని సూచించారు. వైద్యుల సలహా మేరకు వారం రోజుల విశ్రాంతి అనంతరం కేసీఆర్ మళ్లీ ఆసుపత్రికి వెళ్లారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం
# రిజర్వేషన్లు ఇవ్వాలి

- మహిళలకు ఇచ్చిన హామీలపై పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో చర్చిదాం
- ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని తీవ్ర విమర్శ
- డిమాండ్ల సాధన కోసం ఈ నెల 17న రైల్ రోకోకు పిలుపు
- భద్రాచలం ఐదు గ్రామాల సమస్యపై మంత్రి తుమ్మల చొరవ చూపాలని సూచన
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత







# ఢిల్లీలో భూకంపం

- ఢిల్లీ, ఎన్‌సీఆర్‌లో బలమైన భూప్రకంపనలు
- హర్యానాలోని రేవారి జిల్లాలో భూకంప కేంద్రం
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకు పరుగులు తీసిన జనం

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై నాన్ బెయిలబుల్
# వారెంట్ జారీ

- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులో వారెంట్ జారీ చేసిన నాంపల్లి కోర్టు
- విచారణకు హాజరుకాకపోవడంపై న్యాయస్థానం ఆగ్రహం
- ఈ నెల 16న తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశం



హైదరాబాద్,జూలై10,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో చుక్కెదురైంది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన పాత కేసులో విచారణకు హాజరుకాకపోవడంతో న్యాయస్థానం ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సభ నిర్వహించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని ఆరోపణలు వచ్చాయి.

# ఐశ్వర్య సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుక

నకిరేకల్ జులై 10 ( నిజం చెపుతాం ) నకిరేకల్ పట్టణంలోని శ్రీ ఐశ్వర్య సాయి మందిరం నందు గురు పౌర్ణమి వేడుక ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం సాయిబాబా అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పౌర్ణమి వేడుకను ఘనంగా జరుపుకున్నారు



# శిరిడి సాయి సన్నిధిలో బీజేపీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు

## - భగవత్ గీతా పారాయణ సభ్యులకు ఘనంగా సన్మానం

డిండి జులై 10, నిజంచెపుతాం : డిండి మండల కేంద్రం లొ గురు పౌర్ణమి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో భగవత్ గీతా పారాయణ సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. అజ్ఞానం అనే అంధకారం నుండి జ్ఞానం అనే వెలుగు మార్గములో నడిపించడానికి గురువు గారు మనకు బోధించి అజ్ఞానాన్ని దూరం చేసే రోజే గురుపౌర్ణమి.. ఈ సందర్భంగా బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఎ.టి కృష్ణ గారు మాట్లాడుతూ గురు పూర్ణిమ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ నా శు భాకాంక్షలు. భారతీయ సనాతన ధర్మంలో గురువుకు, గురు పరంపరకు ఎంతో ప్రాధాన్యం ఉంది. లౌకిక, అ లౌకిక విషయాలపై అవగాహన కల్పిస్తూ జీవితంలోని ప్రతి దశను ఎలా తీర్చిదిద్దుకోవాలో బోధిస్తూ మార్గదర్శనం చేసే గురువులను దైవ సమానులుగా భావించే సంస్కృతి మనది. అజ్ఞానాంధకారాన్ని తొలగించి, జ్ఞానమనే వెలుగును చూపిస్తూ మార్గదర్శనం చేసే గురువులను సదా గౌరవించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా బికుమాండ్లచిన్న ఈశ్వరయ్య. హనుమాండ్ల కేశవులు. కాసం రామస్వామీ. మురళీ. ఎలకుర్తి వేణు గోపాల్. ఎలకుర్తి రమేష్ లను సన్మాణించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ బీజేపీ డిండి మండల అధ్యక్షులు సింకారు సైదా జీ. జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్. నోములసాయి. తదితరులు పాల్గొనడం జరిగింది.



# మిషన్ భగీరథ మంచినీటి సమస్య పై ఎంపీడీవోకు వినతిపత్రం

డిండి జులై 10, నిజంచెపుతాం :డిండి మండల కేంద్రంలో మంచినీటి సమస్య తీవ్రముగా ఉంది కొన్ని రోజులుగా భగీరథ మంచినీటి సరఫరా లేనందున మండల కేంద్రము ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరా గురించి త్వరగా పరిష్కరించాలని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్పీ వెంకన్న, మిషన్ భగీరథ ఏ ఈ సాయి వివేక్ మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ ధనంజయ గార్లతో చర్చించి సమస్య పై వివరించడం జరిగింది. అధికారులు స్పందిస్తూ 3 రోజులలో సమస్య ను పూర్తిగా పరిష్కారం చేస్తామని డిండి గ్రామం లొ 5 లక్షల లీటర్ల తాగు నీరు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ డిండి పట్టణ అధ్యక్షులు గిరమోని శ్రీనివాస్, బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఏ టి కృష్ణ, నల్లగంతుల రవి, కర్ణాకర్ సైదా శ్రీశైలం,అంజి యాదవ్, బాసిద్ తది తరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు డైరీల పంపిణీ...

మోటకొండూరు: జూలై 10(నిజం చెపుతాం) విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ అన్నారు. గురువారం మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన కొమ్మారెడ్డి శశిధర్ రెడ్డి కూతురు కొమ్మరెడ్డి సాయి తేజస్విని జ్ఞాపకార్థంగా డైరీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి,ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్,మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ కొంచెం మోహన్ రెడ్డి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి,కొమ్మారెడ్డి సత్యనారాయణ, కొమ్మరెడ్డి ప్రతాపరెడ్డి,ఎండి.హుస్సేన్,రాజగోపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,నాతి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




# గురు పౌర్ణమి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

మునుగోడు జులై 10 (నిజం న్యూస్): గురు పౌర్ణమి సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని ప్రైమరీ స్కూల్ లో ఉపాధ్యాయులను మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ళ జానయ్య ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు విద్యార్థుల కు స్వీట్లు పంచడం జరిగింది . ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కర్నాటి లింగయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పందుల యాదయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షుడు కర్నాటి శేఖర్ గౌడ్, మండల పార్టీ కార్యదర్శి కూరేళ్ళ శివరామ్, బూత్ కమిటీ అధ్యక్షుడు పెర్లమాండ్ల రామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు...




# ఎయిమ్స్‌లో జర్నలిస్టులకు హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

## - ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేత

## - టిజెయు జిల్లా అధ్యక్షుడు షానూర్,ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జులై 10(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లాబీబీనగర్ మండల కేంద్రంలో ఉన్నా ఎయిమ్స్ హాస్పటల్లో జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం హెల్త్ వెల్నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ... గురువారం రోజు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా,ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఇట్టి విషయంపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి హాస్పిటల్ లో జర్నలిస్ట్ లకు హెల్త్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. వారితోపాటు తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయండి

అంతేకాకుండా, హైదరాబాద్‌లో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ)ని ఏడాదిలోగా యాదాద్రి జిల్లా పోచంపల్లికి శాశ్వతంగా తరలించాలని ఆదేశించారు. టెస్కో షోరూంల పనితీరును మెరుగుపరిచి, 'మహిళా శక్తి' చీరల ఉత్పత్తిని వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షలో భాగంగా జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, చేనేత కార్మికుల రుణమాఫీ కోసం ప్రభుత్వం రూ. 33 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5,691 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారని, వెరిఫికేషన్ పూర్తి కాగానే నిధులు విడుదల చేస్తామని వివరించారు. 'నేతన్నకు చేయూత' పథకం కింద 194 మంది మృతుల కుటుంబాలకు రూ. 9.70 కోట్లు అందించినట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం, 2024 సంవత్సరానికి గాను జాతీయ చేనేత పురస్కారాలకు ఎంపికైన పుట్టపాక గ్రామానికి చెందిన గజం నర్మద, గూడ పవన్‌లను మంత్రి తుమ్మల శాలువాతో సత్కరించారు. తెలంగాణ చేనేతకు జాతీయ స్థాయిలో గుర్తింపు తేవడం గర్వకారణమని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన భరోసా ఇచ్చారు.

# శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులో మెగా పీటీఎం 2.0 కార్యక్రమం

తన తండ్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు భోజనం చేసిన ప్లేటును రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా తీసి తన వినమ్రతను చాటుకున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన ఈ ఘటన అందరి దృష్టిని ఆకర్షించింది. తండ్రి పట్ల కుమారుడిగా, ముఖ్యమంత్రి పట్ల మంత్రిగా ఆయన చూపిన గౌరవం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. కొత్తచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'మెగా పీటీఎం 2.0' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం వారు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సహపంక్తి భోజనంలో సీఎం, మంత్రులతో పాటు విద్యార్థులు ఒకేచోట కూర్చొని భోజనం చేయడం ప్రత్యేకంగా నిలిచింది. భోజనం ముగిసిన తర్వాత, చంద్రబాబు లేవగానే ఆయన తిన్న ప్లేటును లోకేశ్ స్వయంగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించారు. 9వ తరగతి చదువుతున్న సి. అంజలి అనే విద్యార్థిని, ఆమె తల్లి రాధమ్మను పలకరించి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తాను డాక్టర్ కావాలనుకుంటున్నానని అంజలి చెప్పగా, ఆమె చదువుకు తాను అన్ని విధాలా అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఇస్రో శాస్త్రవేత్త కావాలనే లక్ష్యంతో ఉన్న బిందుప్రియ అనే మరో విద్యార్థినిని ఆయన అభినందించారు. ఇటీవలి కేబినెట్‌లో 'ఏపీ స్పేస్ పాలసీ'కి ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తుచేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళలను కించపరిచే పదజాలాన్ని ప్రతి ఒక్కరూ మానుకోవాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, మహిళలందరితో కలిసి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు వస్తామని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పదేపదే కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలని కోరడాన్ని ప్రస్తావిస్తూ, తాము చర్చకు సిద్ధమంటూ ప్రతి సవాల్ చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ జాగృతి విస్తృత స్థాయి సమావేశంలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఆడబిడ్డలకు నెలకు రూ. 2,500, తులం బంగారం ఇస్తామన్న హామీలు ఏమయ్యాయి? పింఛన్ల పెంపు సంగతేమిటి? ఈ అంశాలపై చర్చించేందుకు మేం సిద్ధం. మీరు కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు రండి, తేల్చుకుందాం" అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిని మళ్లించే రాజకీయాలు చేస్తున్నారని, ఆయన మోసాలను ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ మాట నిలబెట్టుకోవాలని కవిత డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలకు వెళితే చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల 17న రాష్ట్రవ్యాప్తంగా 'రైల్ రోకో' నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం పరిసరాల్లోని ఐదు గ్రామ పంచాయతీల సమస్యను ప్రస్తావించిన కవిత, వాటిని తెలంగాణలో విలీనం చేసేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకోవాలని కోరారు. పురుషోత్తపట్నంలో భద్రాచలం ఆలయ భూముల పరిశీలనకు వెళ్లిన ఈవో రమాదేవిపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండించారు. భద్రాద్రి రాముడు తెలంగాణ దేవుడని ఆమె వ్యాఖ్యానించారు.

# ఢిల్లీలో భూకంపం.. పరుగులు తీసిన ప్రజలు

దేశ రాజధాని ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో (ఎన్‌సీఆర్) ఈ ఉదయం బలమైన భూప్రకంపనలు సంభవించాయి. కొన్ని సెకన్ల పాటు భూమి బలంగా కంపించడంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, కార్యాలయాల్లో ఉన్నవారు ఏం జరుగుతుందో తెలియక ఆందోళనతో బయటకు పరుగులు తీశారు. ఈ భూకంప కేంద్రం హర్యానాలోని రేవారి జిల్లాలో ఉన్నట్టు అధికారులు గుర్తించారు. రేవారి జిల్లా పరిధిలోని గురవార అనే ప్రాంతానికి సమీపంలో భూకంపం సంభవించినట్టు ప్రాథమికంగా నిర్ధారించారు. భూకంప కేంద్రం హర్యానాలో ఉన్నప్పటికీ, దాని ప్రభావం ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, ఘజియాబాద్ వంటి జాతీయ రాజధాని ప్రాంతం అంతటా స్పష్టంగా కనిపించింది. ఆస్తి, ప్రాణ నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# నూతన సభ్యత్వాలకు వెంటనే అవకాశం కల్పించాలి

## -సిర్పంగి స్వామి, సిపిఎం మండల కార్యదర్శి




వలిగొండ జూలై 10 (నిజం చెపుతాం)వలిగొండ సింగిల్ విండో సొసైటీలో నూతన సభ్యులుగా చేరడానికి అర్హత ఉన్న ప్రతి రైతుకు సభ్యులుగా చేరేందుకు అవకాశం కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. జిల్లా పరిధిలోని అనేక సింగిల్ విండో సొసైటీల్లో నూతన సభ్యుల చేర్పింపు కోసం అవకాశం కల్పిస్తున్నారని వలిగొండ సింగిల్ విండో సొసైటీలో మాత్రం నూతన సభ్యుల చేర్పింపుకు నేటికీ అవకాశం కల్పించడం లేదని కేవలం సొసైటీలో భూములను తాకట్టు పెట్టి మార్ట్ గేజ్ చేసుకున్న రైతులకు మాత్రమే సభ్యత్వం పొందే అవకాశం ఉండడం సరికాదని, భూమి ఉండి సభ్యత్వం పొందేందుకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే అనేకమంది నూతన సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకొని ఉన్నారని పెండింగ్ లో ఉన్న వారితో పాటు నూతన సభ్యుల చేర్పింపు కోసం వెంటనే అవకాశం కల్పించేందుకు పాలకవర్గం తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# ఆలేరు పట్టణంలో జంగా రాఘవరెడ్డికి ఘన సన్మానం

ఆలేరు జూలై 10 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో తెలంగాణ స్టేట్ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి ఆయన కట్టుబడి ఉన్నారని,పార్టీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ.ఎజాజ్,1వ వార్డు మాజీ కౌన్సిలర్ చింతలపని సునీత శ్రీనివాస్ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ కట్టేగుమ్ముల సాగర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎమ్మెస్ విజయకుమార్,నాగిళ్ల కర్ణాకర్ రెడ్డి,ముదిగొండ శ్రీకాంత్,సంతోష్,అనిల్,కాసుల భాస్కర్,ప్రకాశ్ రెడ్డి,దశరథ,దూసరి మురళి,సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



# పాత్రికేయులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుర్షిషీద్ పాషా

ఆలేరు జూలై 10 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన జర్నలిస్టులకు ఇప్పటికే ఇండ్ల పట్టాలు మంజూరైనప్పటికీ,రెవెన్యూ శాఖ అధికారులు ఇండ్ల స్థలాలను చూపించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ కుర్షిత్ పాషా,ప్రధాన కార్యదర్శి కొరుటూరి ఉపేందర్ లు ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం ఆలేరు రహదారి బంగ్లాలో నిర్వహించిన ప్రెస్ క్లబ్ సమావేశంలో వారు మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు.స్థానికంగా విధులు నిర్వహిస్తున్న ప్రతీ పాత్రికేయుడికి ఇండ్ల స్థలాలను కేటాయించి,ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఇలయ్యయ్య దృష్టి సారించి న్యాయం చేయాలని కోరారు.అంతేకాక, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని,దాడులకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన



చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం జర్నలిస్టులు స్థానిక డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్ కు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ సభ్యులు తోట మల్లయ్య,ముల్లెక్కల రవికుమార్,వంగరి శివకుమార్,చింతకింది వెంకటేష్, గంగదారి శ్రావణ్ కుమార్,మహమ్మద్ జహంగీర్,సిరిగిరి స్వామి,మంచన మల్లేశం,బోడ నరేష్,గుండు మహేందర్,మధు,నరేష్,కొంతము సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

### -యాదగిరిగుట్ట డిపో ముందు నిరసన

యాదగిరిగుట్ట,జూలై 10(నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణంలోని బాలికల వసతి గృహం నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు ఆర్టీసీ బస్సు సదుపాయం ఏర్పాటు చేయాలని బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ గురువారం బీజేపీ శ్రేణులతో కలిసి డిపో ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ గతంలో బాలికల వసతి గృహం నుండి ప్రభుత్వ పాఠశాల వరకు బస్సు ఏర్పాటు ఏర్పాటు చేశారని, కానీ ఇప్పుడు రద్దు చేయడంతో విద్యార్థులు నిత్యం కాలినడకన రెండు కిలోమీటర్ల దూరం నడవడంతో ఇబ్బందులు పడుతున్నారని,రాను పోను నాలుగు కిలోమీటర్లు అవుతుందని విద్యార్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారని, ఈ విషయంపై ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందన లేకపోవడంతో డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని,ప్రభుత్వం ఏమో ప్రభుత్వ స్కూల్లోనే పిల్లల చదువుకోవాలని చెప్పి ప్రోత్సాహకాలు ఇస్తుంటే ఇక్కడ ఉన్నటువంటి అధికారులు మాత్రం దానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారని,తక్షణం విద్యార్థినులకు బస్ సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శికాదూరి




అచ్చయ్య,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగుంటిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి మందోజి నరేష్,గోపగాని ప్రసాద్,గౌలికారు జవహర్,ఆలేటి కర్ణ,పలుగుల సురేష్ ,దొమ్మాట ప్రభాకర్ ,తాళ్ల భాస్కర్ రెడ్డి, బొమ్మగాని రాజమణి, బెలిదే అశోక్,ఎరుకల చైతన్య ,సుదుగు రాజిరెడ్డి ,బోడా బుచ్చిబాబు ,వాల్మీకి అజయ్ ,ఆకుల దేవేందర్ ,సుధగాని శివ,గాదె వంశీ,కొన్ని ప్రశాంత్,ప్రవీణ్,భాను,నవీన్,సంద ప్రవీణ్,వంగ శ్రీకాంత్ ,కర్రే శ్యామ్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలి

### -వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు పల్లపు దుర్గయ్య

రామన్నపేట జూలై 10 (నిజం చెపుతాం)రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాస్టల్ వసతి ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు పల్లపు దుర్గయ్య గురువారం రాజ్యసభ సభ్యులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని మారుమూల గ్రామాల నుండి విద్యార్థిని, విద్యార్థులు రావడానికి సరైనటువంటి రవాణా సౌకర్యం సక్రమంగా లేనందున చాలామంది విద్యార్థులు చదువుకు దూరమైతున్నారని గతంలో ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత చదువులు అందించిన జూనియర్ కళాశాల నేడు విద్యార్థులు లేక వెలవెలబోతుందని కార్పొరేట్ కళాశాలలు వచ్చిన తర్వాత కళాశాల



భవిష్యత్తు ప్రశ్నార్థకమవుతున్నదని కళాశాల పూర్వ వైభవం రావాలంటే హాస్టల్ వసతి కల్పించాలని వినతి పత్రంలో ఆయన పేర్కొన్నారు.

# ఇంటి స్థలాలు ఇచ్చే వరకు భూ పోరాటం ఆగదు






### - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 10(నిజం చెపుతాం)పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చే వరకు భూపోరాటం ఆగదని వెంటనే ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం రోజున భువనగిరి పట్టణంలో ఇంటి స్థలాలు లేని పేదలు సిపిఐ(ఎం) భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గుడిసె వాసులతో సిపిఎం జిల్లా కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు భారీ పాదయాత్ర నిర్వహించి కలెక్టరేట్ ముట్టడించడం జరిగింది.పాదయాత్ర పొడువునా ఇంటి స్థలాలు ఇవ్వాలని , పట్టాలు ఇచ్చిన 700 సర్వే నంబర్ లో ఇంటి స్థలాలు కేటాయించాలని నినాదాలు చేస్తూ పాదయాత్ర జరిగింది.అనంతరం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షతన జరిగిన కలెక్టరేట్ ముట్టడిలో ముఖ్య అతిథిగా హాజరైన సిపియం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి. జాంగిర్ మాట్లాడుతూ..భువనగిరి పట్టణంలోని ముగ్దుంపల్లి రోడ్ లో గల 700 సర్వే నంబర్ లో 2005 లో 105 మంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చి నేటికి 20 సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు స్థలాలు కేటాయించక పోవడం పేదల పట్ల ప్రభుత్వాల చిన్న చూపు అర్థం అవుతుందని విమర్శించారు.నూతనంగాఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా పరిష్కరిస్తుందని ఆశగా ఎదురుచూసిన ప్రజలు నిరాశకు గురై ఉండడానికి గూడులేక గుడిసెలు వేస్తే వాటిని కూల్చి తగలబెట్టడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని వెంటనే పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నెల 20వ తేదీవరకు వేచి చూసి అనంతరం ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేశారు.సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు అని అధికారులు,పోలీసులు నిరుపేదల ఎడల వ్యవహరిస్తున్న వైఖరి సరిగా లేదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం వైఖరే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల వ్యవహరిస్తుందని విమర్శించారు.కలెక్టర్ రావాలి అని నినాదాలు చేయడం తో పోలీస్ లు జోక్యం చేసుకొని నాయకత్వాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ కి తీసుకెళ్లడం జరిగింది.సమస్యను తెలియజేస్తూ...జేసీకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం జేసీ మాట్లాడుతూ...700 సర్వేలో ప్రభుత్వ భూమిని వెంటనే సర్వే నిర్వహించి పేదలందరికీ వచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడంతో ముట్టడిని విరమించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,దాసరి పాండు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య,కల్లూరి నాగమణి,పట్టణ నాయకులు బర్ల వెంకటేష్,వల్దాసు అంజయ్య,కొత్త లక్ష్మయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం,రజక సంఘం జిల్లా కార్యదర్శి వద్దేమాన వెంకటేష్ పట్టణ నాయకులు ఈర్లపల్లి రాహుల్,నరాల నరసింహ,వల్దాసు జంగమ్మ,కొత్త లలిత,అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు,ఎండి.రియాజ్, ఎండి సాజిద్,భూ పోరాట కమిటీ కన్వీనర్ దొడ్డి శంకర్,ఇక్కుర్తి సుజాత,ఇక్కుర్తి కళావతి,పోలిశెట్టి మంజుల,కన్నెబోయినా అరుణ,నారకాలమ్మ,అండ బోయిన కృష్ణవేణి,నాగమణి,వరలక్ష్మి,బై శెట్టి మంజుల,సత్తెమ్మ, రంగపురం స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# మా నాయకుల జోలికి వస్తే ఖబర్దార్.. కాంగ్రెస్ నాయకులకు: సట్టు తిరుమలేష్ హెచ్చరిక

రాజపేట,జూలై10 (నిజంచెపుతాం) మా నాయకుల జోలికి వస్తే ఖబర్దార్ అని కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలేష్ హెచ్చరించారు.గురువారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గెలిచిన వెంటనే తన జీతాన్ని ప్రజాసేవకు వినియోగిస్తానని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే 18 నెలల జీతాన్ని ఎవరికోసం ఖర్చు పెట్టారు శ్వేత పత్రం విడుదల చేయాలని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించగా,దానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోయి రామ చంద్రారెడ్డి మీద తీవ్రమైన చేశారని,కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంటుందని,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారితిన మాట్లాడడాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆలేరు నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని ఇటీవల ఎమ్మెల్యే ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న గంధమల్ల రవి కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని దించారని,అలాంటి వ్యక్తి పైన ఆరోపణలు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు సహించబోరని హెచ్చరించారు. గతంలో మీ పార్టీలో ఉన్నప్పుడు మీ కార్యకర్తల



చేత వారిని అవమానించి పార్టీలో నుండి బయటికి వెళ్లే విధంగా చేసిన ఘనత మీది అని,మీలాగా ఎక్కడ అక్రమాలు కబ్జాలు చేసిన దాఖలాలు లేవు అలాంటి వారిపైన ఆరోపణలు చేస్తే ఆకాశం మీద ఉమ్మ వేసినట్టే మీరు విమర్శకు ప్రతి విమర్శలు మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు అమలు చేయాలన్నారు.ఈ సమావేశంలో నాయకులు, సందిలా భాస్కర్,ఎర్ర గోకుల జశ్వంత్, బొంగోని ఉప్పలయ్య, ఎడ్ల రామచంద్రారెడ్డి, అంకతి సుదర్శన్,గంధమల్ల సురేష్,ఎమ్మా భాస్కర్, మోతుపల్లి బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా కొలనుపాకలో పూజారులకు ఘన సన్మానం

ఆలేరు జూలై 10 (నిజం చెపుతాం) గురు పౌర్ణమి సందర్భంగా ఆలేరు మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర ఆలయం మరియు జైన్ మందిరం ప్రాంగణాలలోని పూజారులకు అలాగే వివిధ వృత్తుల్లో నైపుణ్యం కలిగిన వ్యక్తులకు బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పూజారి కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేస్తూ నిస్వార్థంగా పనిచేస్తున్న వృత్తిదారులను గుర్తించి గౌరవించడం బీజేపీ ధ్యేయంగా ఉంది.వారు మన సాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం మానవీయ విలువలకు ప్రతిరూపంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నంబర్ భోగ శ్రీనివాస్,మండల మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ,మండల ఉపాధ్యక్షులు మాసాయిపేట రాజు గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి అంకి రెడ్డి శ్రీనివాస్,శేషత్వం



అమరేందర్,మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్,మిట్టపల్లి భాస్కర్ గౌడ్,బీజేవైఎం జిల్లా నాయకులు తేరాల శంకర్,సందీప్,శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

# అడక్వసిని రద్దు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

### - బోయ రాములు జిల్లా అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరిలి

చౌటుప్పల్,జులై 10(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులలో జీవో నెంబర్ 2 లో ఉన్న



అడక్వసి వల్ల అనేక మంది ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ప్రమోషన్స్ రాక అన్యాయం జరుగుతుంది.కావున జీవో నెంబర్ 2 లో ఉన్నటువంటి అడక్వసీ అనే పదాన్ని తొలగించి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ ప్రమోషన్ల లో న్యాయం చేయాలని,అలాగే ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు ఇన్ సర్వీసులో హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన జి.ఓ. 342 పూర్తి స్థాయిలో అమలు చేయుటకు అడ్డంకీగా ఉన్న 26559 మెమో ను రద్దు చేసి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ ఉద్యోగులు హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు.

# గురు పౌర్ణమి సందర్భంగా గురువుకు ఘన సన్మానం చేసిన పూర్వ విద్యార్థులు

ఆలేరు జూలై 10 (నిజం చెపుతాం) గురు పౌర్ణమి సందర్భంగా ఆలేరు పట్టణంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయంలో ఓ గౌరవనీయమైన సందర్భం జరిగింది.ఈ వేళ,విద్యాలయ ప్రధానోపాధ్యాయులు బండిరాజుల శంకర్ అచార్యుల ని పూర్వ విద్యార్థులు శాలువాతో సన్మానించి,వారి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మాకు మార్గదర్శకత్వం ఇచ్చిన గురువుల బాటలో నడుస్తూ, వారిని గౌరవించడం మాకు గర్వకారణం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూజారి కుమారస్వామి గౌడ్, బైరి మహేందర్ గౌడ్,కంతుల శంకర్,దాసి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఔషధ మొక్కల కార్యక్రమం

హుజూర్ నగర్ జులై 10 నిజం చెపుతాం న్యూస్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రామ్ లో భాగం హుజుర్నగర్ : స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో ఔషధ మొక్కలను నాటడం జరిగింది. పర్యావరణంలో భాగంగా ప్రతి స్కూలు పచ్చదనంతో పాటు ఔషధ మొక్కల గురించి ప్రతి పిల్లవానికి తెలియపరచాలని ఉద్దేశంతో ఈ మొక్కలను విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్ సూచనల మేరకు ఔషధ వనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయప్రద, మెంటార్ టీచర్ జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయురాలు శైలజ, సీజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో




ఆర్డినేటర్ కత్తి కోటయ్య, మరియు స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 14 ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి...

తుంగతుర్తి జులై 10 నిజం చెపుతాం ఈనెల 14న తిరుమలగిరి మండల కేంద్రంలో నిర్వహించనున్న రేషన్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశంలో పాల్గొని, మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వెనకబడ్డ తుంగతుర్తి నియోజకవర్గాన్ని విద్యా, వైద్యం ,వ్యవసాయ రంగాల్లో రాణించుటకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి ,ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తిరుమలగిరిలో జరిగే బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించుటకు శుక్రవారం రోజున రాష్ట్ర మంత్రులు నల్ల మాస ఉత్తమ కుమార్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖామంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ మాట్లాడుతూ కోదాడ హుజూర్నగర్ తరహాలో నిర్వహించిన ముఖ్యమంత్రి సభ మాదిరిగానే, తిరుమలగిరిలో జరుగు బహిరంగ సభకు గడప ,గడప నుండి వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని దిగ్విజయం



చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి, గోవర్ధన్, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న , డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, జై బాబు జై భీమ్ సమ్మిదాన్ కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, మారగాని వెంకటయ్య, నల్లు రామచంద్రారెడ్డి, రామచంద్రయ్య, రేగటి రవి, కలకోట్ల మల్లేష్, దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రెడ్డి, ఉప్పుల రాంబాబు, పెద్ద బోయిన అజయ్, కొండరాజు, నాగరాజు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవోపా స్కాలర్ షిప్పులకు ధరఖాస్తుల ఆహ్వానం

హుజూర్ నగర్ జులై 10 నిజం చెపుతాం న్యూస్ ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) హుజూర్ నగర్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ నియోజకవర్గం లోని ఆర్యవైశ్య పేద మరియు మెరిట్ విద్యార్థులకు ప్రతి ఏటా అందజేసే స్కాలర్ షిప్ లకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వంగవేటి సతీశ్ కుమార్ మరియు పెనుగొండ శ్రీనివాస్ లు తెలిపారు, ఈనెల 10 వ తేదీ నుంచి ఆగస్టు 10 వ తేదీ వరకూ ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు వారు పేర్కొన్నారు, ఇట్టి ధరఖాస్తులు శ్రీ సాయి సంతోషి ఏజెన్సీస్ , మెయిన్ రోడ్ , హుజూర్ నగర్ నందు లభిస్తాయని ఆర్యవైశ్య పేద మరియు మెరిట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# గురు పౌర్ణమి పురస్కరించుకొని గురువులకు చిరు సత్కారం

హుజూర్ నగర్ జులై 10 నిజం చెపుతాం న్యూస్ భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డి సమక్షంలో గురు పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు మరియు ఎంతోమందికి విద్యను నేర్పి వారి ఎదుగుదలకు కారణమయినటువంటి పులిపాటి నరసయ్య, ఎం.బి. దేవదానం, ఎం.డి మొయినుద్దీన్, పి. మోహన్, కె.వి.ఎన్. మూర్తి మరియు బి. రామలక్ష్మమ్మ గార్లను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గురువు యొక్క గొప్పతనాన్ని వారి ఔనత్యాన్ని మరియు ఈ సమాజానికి గురువు యొక్క అవసరం ఎంత ఉన్నదో తెలియజేయడం జరిగింది. అలాగే బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ భూమ్మీద ఉన్న ప్రతి ఒక్క గురువుకి పాదాభివందనాలు తెలుపుతూ ఈ దేశ భవిష్యత్తును నిర్మించేది గురువులే అని, ఈ భూమి మీద అత్యంత గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని కొనియాడారు. గురువును త్రిమూర్తులతో పోల్చినటువంటి గొప్ప సంస్కృతి మనదని, అలాగే ఈ గురుపరంపర ఈనాటిది కాదని వేదకాలం నాటి నుండి ఉందని, ఆ రోజుల్లో గురుకులాల వ్యవస్థ ఉండేదని, గురుకులంలో విద్యార్థులు గురువులకు సేవ చేస్తూ చతుః షష్టి కలలను నేర్చుకునే వారని తెలిపారు. నాటి త్రేతా యుగం నుంచి నేటి కలియుగం వరకు శ్రీరాముడు వశిష్ట మహర్షి దగ్గర శ్రీకృష్ణుడు సాందీపని ముని దగ్గర అలాగే చత్రపతి శివాజీ మహారాజ్ సమర్థ గురు రామదాసు దగ్గర



వారు వాళ్లను గురువుగా స్వీకరించి ఉపదేశం పొందిన వారే అని తెలిపారు. ఈ సమాజానికి గొప్ప మార్గ నిర్దేశకులు గురువులని ఈ లోకంలో పెద్ద పెద్ద రాజులు, యుగ పురుషులు, మహానుభావులు అంతెందుకు దేవుళ్ళు సైతం ఏదో ఒక గురువు దగ్గర ఉపదేశం పొందిన వారే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఎం.ఎస్.ఎన్. రాజు, పి. చంద్రశేఖర్, అలవాల చంద్రయ్య, కె. లక్ష్మయ్య, టి. ప్రభాకర్ రెడ్డి, పి.ఎల్.ఎన్. రెడ్డి గార్లతోపాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వర్, జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, ఉపాధ్యక్షుడు కొల్లోజు నాగేంద్ర చారి, కంటు నాగరాజు, చుక్క హరీష్, పులి నరసింహారావు, బలవంత్ సింగ్ మరియు తదితరులు పాల్గొన్నారు.


# ఇందిరా మహిళ శక్తి సంబరాలు...

నాగారం జులై 10.నిజం చెపుతాం ఇందిరా మహిళ శక్తి సంబరాలకార్యక్రమాన్ని నాగారం మండల కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ వెన్నెల నాగరాజు ఆధ్వర్యంలో గురువారం కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీఎం శోభారాణి మాట్లాడుతూ మహిళలకు వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని, ఈ డబ్బులతో చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకుంటూ మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు, తద్వారా మహిళలు సాధికారత సాధించే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు ఈర్ల సాయి, చల్లా లక్ష్మి, ప్రియాంక, స్రవంతి, ప్రియదర్శిని, శిరీష, ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు



# శ్రీవాణి పూర్వ విద్యార్థికి నీట్ రాష్ట్రస్థాయిలో 1385వ ర్యాంకు సాధించిన దొంతిరెడ్డి శరణ్ జిత్రెడ్డి.

నేరేడుచర్ల, జూలై10 (నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల శ్రీవాణి ఇంగ్లీషు మీడియంలో విద్యనభ్యసించిన నేరేడుచర్లకు చెందిన పూర్వ విద్యార్థి దొంతిరెడ్డి శరణ్ జిత్రెడ్డికి నీట్ రాష్ట్రస్థాయి ర్యాంకులలో 1385వ ర్యాంకు సాధించినట్లు శ్రీవాణి డైరక్టర్ కొణతం సీతారాంరెడ్డి తెలిపారు. పదవ తరగతి శ్రీవాణి విద్యాసంస్థలో అభ్యసించిన శరణ్ జిత్రెడ్డి, ఇంటర్మీడియట్ మాదాపూర్ నారాయణ కళాశాలలో విద్యనభ్యసించాడు. రాష్ట్రస్థాయిలో 1385వ ర్యాంకు సాధించడం పట్ల ఆయనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, బంధువులు అభినందించారు.



# బూరుగడ్డ గ్రామములో గురు పౌర్ణమి పూజలు

హుజూర్నగర్ మండలం జులై 10 నిజం చెపుతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామంలో శ్రీ ఆదివరహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి వారి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా 24 అడుగుల శ్రీ అనంతపద్మనాభ స్వామి వారి ఏకశిలా విగ్రహానికి పంచామృత అభిషేకములు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది అనంతరం అనంత పద్మనాభ స్వామి వారికి వస్త్రంతో పూలదండలతో అలంకరణ జరిగినది ఇట్టి సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ కుమార్ ఆచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగినది భక్తిశ్రద్ధలతో స్వామివారిని పూజించుకోవాలని ఈరోజు ఎంతో మంచి రోజు అని చెప్పినారు ఇట్టి కార్యక్రమాన్ని చేయించిన వారు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా అపర్ణ దంపతులు ఈ కార్యక్రమానికి సహకరించిన వారు యరగని రామస్వామి గౌడ్ దంపతులు కాసాని గోపాలు దంపతులు కుమ్మరి కుంట్ల వెంకట్ నారాయణ దంపతులు మురారి శెట్టి నరసింహ దంపతులు మంచాల శ్రీధర్ దంపతులు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య ధర్మకర్తలు గంధం అంజయ్య



తిరుప శెట్టి హరీష్ కుమార్ వేముల నరసింహారావు కోలా కృష్ణ ప్రసాద్ పెనుబల్లి హనుమంతరావు మేరుగాక ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు పి శ్రీనివాసచార్యులు అనంతరం చంద్రశేఖర్ సైదులు గురవయ్య మరియు ముడంబై లక్ష్మి అనసూయమ్మ పుష్ప అరుణమ్మ మరియు ఆలయ సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి భావంతో ఇట్టి కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగింది

# ఔషధ మొక్కలు అనేక వ్యాధుల నివారణకు, ఉపశమనాన్ని కలిగిస్తాయి...

నేరేడు చర్ల,జులై 10 నిజం చెపుతాం న్యూస్: డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడు చర్ల నందు ఎంగ్ ఎర్త్ లీడర్స్, ఏకో క్లబ్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం కలిసి ఔషధ మొక్కల ను నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశ్రాంత డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహమ్మద్ రఫీయుద్దీన్ సూచనల మేరకు సిమెంట్ రింగ్ లలో ఈ మొక్కలను అందంగా నాటారు.ఆయన మాట్లాడుతూఔషధ మొక్కల ఉపయోగాలు విద్యార్థులకు, ఉపాధ్యాయలకు ప్రతి మొక్క గురించి వివరించారు. ఈ మొక్కలు అనేక వ్యాధుల నివారణకు, ఉపశమనానికి ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలోని ఎన్నుకున్న పాఠశాలలో ఔషధ మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇంచార్జ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మెంటార్



టీచర్ యాదగిరి, ఉపాధ్యాయ బృందం, సీజిఆర్ అడ్మిన్ ఆఫీసర్ అనుదీప్, సిజిఆర్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, ఫీల్డ్ కో ఆర్డినేటర్ కత్తి కోటయ్య, మరియు స్కూల్ ఎర్త్ లీడర్స్, యంగ్ ఎర్త్ లీడర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డెంగ్యూ మలేరియా వ్యాధులపై ఫ్రైడే- డ్రై -డ్రే గా పాటించాలనిఅవగాహన ర్యాలీ

నేరేడుచర్ల, 10(నిజం చెపుతాం న్యూస్): 10.09.2025 వరకు 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం నిర్వహించుటకు గాను ఆదేశించినారు. అట్టి ఆదేశాలనుసారం 38వ రోజు ప్రొగ్రాం లో భాగంగా తేది: 10.07.2025 గురువారం నాడు పురపాలక సంఘం పరిధిలోని 14వ వార్డులోని విశ్వ బ్రాహ్మణ సంఘం ఏరియా యందు డెంగ్యూ %డ% మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై-డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించటం జరిగినది. మురుగు కాల్వలు పూడికలు తీయించటం జరిగినది. పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సంఘాలు ఏర్పాటు చేయుటకు స్ట్రీట్ వెండార్స్ లకు సంఘ బంధం గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా లు సర్వే నిర్వహించటం జరిగినది. 14వ వార్డులోని విశ్వ బ్రాహ్మణ సంఘం ఏరియా యందు నల్లా కనెక్షన్ ఆన్లైన్ కాని ఇండ్లను గుర్తించుటకు మరియు పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు



గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టటం జరిగినది మురుగు కాల్వల వెంట గడ్డి పెరుగకుండా గడ్డి మందు స్ప్రే చేయించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్. పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభను విజయవంతం చేయాలి



**- నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోడుసు లింగయ్య**

నాగారం జూలై 10. నిజం చెపుతాంఈ నెల 14 వ తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీ లో నిర్వహించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులు పంపిణీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మందుల సామేలు వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా రేషన్ కార్డుల పంపిణీ చేయించడ%శీ% శాసనసభ్యులు గొప్పతనానికి నిదర్శనం అని అన్నారు. మండలం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు, అత్యధికంగా తరలి రావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం, పసుపులేటి వెంకట్ రెడ్డి, నాతి వీరమల్లు, అనంతుల వెంకటయ్య, కన్నెబోయిన రాంమూర్తి, భయ్య%శీ% వెంకన్న, ముకుందరెడ్డి, బొజ్జ బిక్షం, పంది శ్రీను, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి, దశరథ, శ్రీను, రామ్ రెడ్డి, నాయకులు మల్లెపాక నాగార్జున, రామ్మూర్తి చంద్రశేఖర్ వెంకన్న, ఉపేందర్, యాదగిరి, సైదా,తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గురు పౌర్ణమి సందర్భంగా రామ్ రెడ్డి నగర్ సాయిబాబా ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జులై 10 (నిజం చెపుతాం) హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ గురుపౌర్ణమి సందర్భంగా రామ్ రెడ్డి నగర్ లోని సాయిబాబా దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి సీనియర్ నాయకులు పెంటవల్లి వెంకన్న, యువమోర్చ అధ్యక్షుడు పుచ్చుల అశోక్, నాగరాజు,మట్ట అరవింద్,తదితరులు పాల్గొన్నారు



# మహాలక్ష్మి రియల్ ఎస్టేట్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 10 (నిజం చెపుతా%శీ%)నాగోల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి రియల్ ఎస్టేట్ నూతన కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు రియల్ ఎస్టేట్ రంగాల్లో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీ కేవీ రెడ్డి , అన్య బాలకృష్ణ, భరత్ గౌడ్, నవీన్ చారి, మధు తదితరులు పాల్గొన్నారు.



# మీర్పేట్ హెచ్ బి కాలనీ లో గురుపౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలో పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ జూలై 10 (నిజం చెపుతాం) గురుపౌర్ణమి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ,వెంకటేశ్వరనగర్ కాలనీ సాయిబాబా దేవస్థానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్నరు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పూజానంతరం పరమేశ్వర్ రెడ్డి సద్గురువుల ఆశీస్సులు తీసుకొని, అందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అంజయ్య శ్రీనివాస్, ఉదయ్ కిరణ్, సురేషగౌడ్ సురేష్, జెమినీ, కృష్ణ, శ్రీను, ఆకాష్, సునీత, సుబ్బు, శ్రావణగౌడ్, భూపాల్ రెడ్డి, వేణు, కిషోర్ జానీ ఇతర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# మహంకాళి దేవాలయం నూతన కమిటీని సన్మానించిన పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 10 (నిజం చెబుతాం )నాచారం మహంకాళి దేవాలయం అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మెన్ ధర్మ కర్తలు బాధ్యతతో కృషి చేయాలని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కోరారు గురువారం ఉప్పల్ నియోజకవర్గ నాచారం మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి దేవాలయం ఎండోమెంట్, ప్రభుత్వ సహకారంతో నూతన చైర్మన్ లను గురువారం గణంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మందముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా దేవాలయ చైర్మన్ గా ఎన్నికైన వారు దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం అభివృద్ధికి పాటు పడాల్సిన అవసరం పాలక కమిటీకి ఉన్నదని పేర్కొన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పదం లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు ఆలయాల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరుకు తాను తోడ్పడుతూ నాచారం ప్రజలు ఆకాంక్షించిన రీతిలో అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు రానున్న మహంకాళి బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ప్రజల భక్తుల అభీష్టం మేరకు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని కమిటీకి సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎంతో గొప్ప పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుతమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ గా మెతుకు శ్రీనివాస్ రెడ్డి , ధర్మకర్తలు,నెమలికొండ సునీల్ రెడ్డి, టి హెచ్ బాలరాజు, ఈ కృష్ణ యాదవ్, టీ ఉమ,తేనీరు రాకేష్, నర్సింగరావు, శ్రీమంతు గౌడ్, ఈఓ వెంకన్న,నాచారం డివిజన్ అధ్యక్షుడు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ప్రకాష్ రెడ్డి,కోఆర్డినేటర్ చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, నూతల కంటి రాజు, మహేష్ యాదవ్, క్రాంతి కుమార్, లీల , భారతమ్మ, మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పెండింగ్ స్కాలర్షిప్రియెంబర్స్ మెంట్ విడుదల చేయాలి

**- జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో అసంపూర్తిగా ఉన్న మూత్రశాలలు,మరుగుదొడ్లను పూర్తి చేయాలి.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 10( నిజం చెపుతాం)పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల స్కాలర్షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా , ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయకుండా, ప్రభుత్వ విద్యా ప్రాధాన్యతను మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం అని (పి.డి.ఎస్.యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో సెంటర్ చౌక్ నుంచి, సత్యనారాయణ చౌరస్తా, కొత్త బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా మీదగా, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి. డి.ఎస్.యు ) ఆధ్వర్యంలో వేలాది మంది విద్యార్థులతో " చలో కలెక్టరేట్ " నిర్వహించడం జరిగింది. కలెక్టరేట్ కు పోకుండా పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై కేటాయించిన విద్యార్థులు ఆందోళన చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల సమస్యలపై కలెక్టర్ తో తదితర డిమాండ్స్ పై చర్చించి,వినతి పత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ( పి.డి.ఎస్.యు) జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షులు గౌస్ , జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా కోశాధికారి మహేష్ , నాయకులు గణేష్ ,సురేష్,రాజు, కృష్ణ,అంజి.

# మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు..



జగిత్యాల, జులై 10 (నిజం చెపుతాం) జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి జగిత్యాల పురపాలక సంఘం ద్వారా ఉచిత దహన సంస్కారాలు నిర్వహించాలని కమిషనర్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని నిరుపేద కుటుంబాలలో మరణించిన వారికి మున్సిపల్ ద్వారా ఉచితంగా దహన సంస్కారాలు నిర్వహించాలి అని కోరారు . జగిత్యాల పట్టణంలో చాలామంది నిరుపేద కుటుంబాలకు చెందిన కుటుంబాలలో ఎవరైనా మరణిస్తే స్థానిక స్మశాన వాటికలలో దహన సంస్కారాల నిర్వహణ చాలా ఖర్చుతో కూడుకుంటుంది. స్మశానాలను నిర్వహించే వ్యక్తులు కట్టెలు, ఇతర సామాగ్రి కోసం సుమారు 10వేల నుండి 15వేల వరకు డిమాండ్ చేస్తుండడంతో నిరుపేద లు ఆ ఆర్థిక భారాన్ని మోయలేక మానసిక వేదనకు గురవుతూ ఎన్నోఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్మశానాల నిర్వహణ మున్సిపల్ వారికి అప్పగించి నిరుపేదలకు ఉచితంగా దహన సంస్కారాలు చేసే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాము. కరీంనగర్ కార్పొరేషన్ లో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించే పథకం అమలులో ఉన్నందున అలాంటి పథకాన్ని జగిత్యాల లో అమలు చేసి నిరుపేదలకు అండగా ఉండాలని కోరారు . సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి అమలుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు, పుప్పాల సత్యనారాయణ, అక్కినపెల్లి కాశీ నాదం,చిట్లా గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి,సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నారేందుల శ్రీనివాస్,ఎడమల వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, ఆర్ఎస్ఎస్ వీరన్న, బొందుకురి శ్రీనివాస్, కొత్తాకొండ బలన్న తదితరులు పాల్గొన్నారు..

# ఉప్పల్ సరస్వతి కాలనీ సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు,





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 10 (నిజం చెపుతాం )ఉప్పల్ డివిజన్ పరిధిలోని సరస్వతి నగర్ లోని సాయి బాబా దేవాలయం లో గురు పూర్ణిమ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారించే ఏకైక సంఘం పీఆర్టియూ

**- నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి**




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 10 ( నిజం చెపుతాం)నారాయణపేట మండల శాఖఅధ్యక్షులు ఎం. రఘువీర్, ప్రధాన కార్యదర్శి ఎం. జనార్ధన్ ఆధ్వర్యంలో గౌరవ జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, జీ హెచ్ యం లు సునీత,భారతి, రాష్ట్ర సహ అధ్యక్షులు నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, డీ స్ ఓ భాను ప్రకాష్ గార్లు ముఖ్య అతిథులుగా వచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయు ల సమస్య ల పరిష్కారం, ఉపాధ్యాయు ల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ఉపాధ్యాయ సంఘం పి ఆర్ టి యు అని అన్నారుఉపాధ్యాయ సమస్య లు ఎన్నివున్నా ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేస్తున్నదున్న ఎన్ ఏ స్ 2025 విద్య రంగంలో తెలంగాణ విద్యార్థులు మెరుగైన ర్యాంకు సాదించిదని గుర్తు చేశారు. విద్యా రంగం లో ఇంకా మంచి ఫలితం లు రావాలి అంటే ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్య లు వెంటనే పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు. కావున ప్రభుత్వం పెండింగులో ఉన్న 5డిఏలను, పీఆర్సీ, ఈహెచ్యస్ మరియు బదిలీలతో కూడిన ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులంతా ఉత్సాహంగా సభ్యత్వాలు స్వీకరించి సంఘ పటిష్టతను చాటారు..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యం రఘువీర్, గౌరవ అధ్యక్షులు మహేష్ కల్యాణి, రాష్ట్ర సహా అధ్యక్షులు నారాయణ రెడ్డి, జిల్లా కార్యద్శి నర్సింగ్ రావు, సునీత, భారతి, ఉపాధ్యాయులు వెంకటేష్, నవీన్ కుమార్, భాను ప్రకాష్, బాలాజీ కాంబ్లే, శివరాజ్,సందీప్, శ్రీనివాస్ శశిరేఖ, శిరీష, నిర్మల,తదితరులు పెద్దమొత్తంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రుక్మిణి విట్టలేశ్వర మందిరం లో గురు పౌర్ణమి సందర్భంగా గురు పాద పూజ

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 10(నిజం చెపుతాం) నారాయణఖేడ్ నియోజక వర్గం సిర్గాపూర్ మండలం అంతర్గాం గ్రామంలో గురువారం రోజు వ్యాస పౌర్ణమి గురు పౌర్ణమి సందర్భంగా రుక్మిణి విఠలేశ్వర మందిరం అంతర్గాం ఆశ్రమంలో శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ గారి ఆధ్వర్యంలో గురుపాద పూజ మరియు పాండురంగ భజన కార్యక్రమాలు చేయడం జరిగింది తర్వాత భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు నారాయణఖేడ్ నియోజకవర్గం నుండి వివిధ మండలాలకు చెందిన భక్తులు చాలా మంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# కల్లులో ఆల్ప్రాజోలం కలిపిన పలు దుకాణాల లైసెన్స్ రద్దు

హైదరాబాద్ నగరంలోని కూకట్పల్లి పరిధిలో చోటుచేసుకున్న కల్తీ కల్లు ఘటన నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఐదు బృందాలుగా ఏర్పడిన ఎక్సైజ్ శాఖ అధికారులు పలు కల్లు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి ప్రయోగశాల పరీక్షలు నిర్వహించారు.

# ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన డిసిపి నీ సన్మానించిన టి.జే.యు

జనగామ జులై 10 (నిజాం చెపుతా%శీ%): జనగామ వేస్ట్ జోన్ డిసిపి 2025 సంవత్సరానికి గాను ఉత్కృష్ట సేవా పథకానికి ఎంపికైన సందర్భంగా రాజమహేంద్ర నాయక్ కలిసి తెలంగాణ జర్నలిస్టు యూనియన్ సన్మానించడం జరిగినది. కోశాధికారి చేల్లోజు నవీన్ చారి అయోధ్యలో ప్రత్యేక పూజలు చేయించి తెచ్చిన ప్రసాదాన్ని అందించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా అధ్యక్షుడు భూస రమేష్ యాదవ్ మాట్లాడుతూ ఈ అవార్డు మన డిసిపి కి రావడం ఎంతో గర్వకారణం అన్నారు జనగామ పోలీసులు ఎప్పటికప్పుడు శాంతిభద్రతలు కాపాడుతూ ప్రతి విషయాన్ని తెలుపుతూ జర్నలిస్టులకు వారధిగా నిలుస్తూ జనగామ లా అండ్ ఆర్డర్ ను కాపాడుతున్నారు అన్నారు. అవార్డు గ్రహీత డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉంది జనగామ ప్రజలకు నేను సేవలందించడం ఎంతో గర్వకారణం ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ




జర్నలిస్టు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం రమేష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి మంచి కట్ల రాజేష్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# 13న జరిగే బీసీ సమర శంఖారావం సభను జయప్రదం చేయండి

**- భద్రాచలం బీసీ ఐక్యవేదిక**

భద్రాచలం జులై 10(నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలోని స్థానిక కాంట్రాక్టర్స్ బిల్డింగ్ నందు బీసీ ఐక్య వేదిక భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బొల్లి శెట్టి రంగారావు, అధ్యక్షతన గురువారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సమావేశంలో భద్రాచలం డివిజన్ బిసి సంఘాల నాయకులు మహిళా నాయకులు ప్రముఖులు హాజరయ్యారు ఈ సమావేశంలో 32 కుల సంఘాలు నాయకులు మాట్లాడుతూ వారి వారి సంఘాలను బలపరుస్తామని బీసీ సంఘాలు అన్నీ ఒకటై ముందుకు వెళదామని 13వ తారీకున జరగబోయే సమర శంఖారావం సభను జయప్రదం చేస్తామని తెలియపరిచారు ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు తమ్మళ్ల వెంకటేశ్వరరావు (టీవీ), అధ్యక్షులు బొల్లి శెట్టి రంగారావు, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి,కార్యదర్శి బండారి నాగేశ్వరావు,ట్రెజరర్ కొప్పనాతి శాంతారావు, సహాయ కార్యదర్శి మేకల మల్లు యాదవ్,తిరుకోళ్లూరి పూర్ణయ్య(పూర్ణ ), పెందోట సత్యం, శ్రీరాముల త్రివిక్రమ్, దార్ల బ్రహ్మానందం, కడియం రామాచారి, ఆలేటి నాగేశ్వర చారి,మల్లాడి వీర్రాజు, మల్లాడి రాధాకృష్ణ, గుండోజు రాణి, పద్మ ప్రియ,జ్యోతి, సరిత, బండారి వెంకట్రావు,బత్తుల రామారావు,తదితరులు పాల్గొన్నారు.



# కలకోట లో ఇందిరమ్మ ఇళ్ల ముగ్గులు సందడి



బోనకల్ : జూలై 10, నిజం చెపుతా%శీ%, మండల పరిధిలోని కలకోట గ్రామపంచాయతీలోని పంచాయతీ సెక్రెటరీ తలుపుల రాము గురువారం ఉదయం క్షేత్ర పర్యటన చేసి అర్హులైన వారికి ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను కలిసి ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ముగ్గులు పోయించి అవగాహన కల్పించారు, లబ్ధిదారుల్లో చాలామందికి బ్యాంకు పాస్ పుస్తకాల్లో కలకోట ఐఎఫ్సి కోడ్ ఏపీజీవీబీ పేరు మీద ఉండటం వల్ల సాంకేతికపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు స్థానిక బ్యాంకు నుంచి ఐఎఫ్సి కోడ్ ని సవరించుకోవాలని సూచించారు ప్రభుత్వం నియమనిబంధనల ప్రకారము నిర్మాణము లేనియెడల బిల్లులు మంజూరులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన సూచించారు,అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన ఇందిరమ్మ ఇళ్ల యాప్ లో లబ్ధిదారుల సమాచారాన్ని నిక్షిప్తం చేశారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ యంగల దయామణి, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భయం పుట్టిస్తున్న ఇసుక లారీలు....

**- బయటికి రవాలంటే హడలిపోతున్న ప్రజలు**
**- ప్రమాదలకు నిలయంగా చర్ల కేంద్రం...**
**- దుమ్ము దూళితో తీవ్రంగా నష్టపోతున్న వ్యాపారులు**
**- హెచ్చరించే అధికారులు లేకపాయే**

చర్ల,జూలై10,(నిజం చెపుతాం)ఇసుక లారీలు భయం పుట్టిస్తున్నాయి.నిత్యం వందలాది లారీలు మండల కేంద్రం మీదుగా అతివేగంగా దూసుకెళ్తుండడంతో ప్రజలు హడలిపోతున్నారు.లారీల తాకిడికి బయటికి రావాలంటేనే వణికిపోతున్నారు.వేలాది మంది ప్రజలు తిరిగే చర్ల మండల కేంద్రంలో లారీలు అధికారులతో అతివేగంగా ప్రయాణిస్తున్నాయి అటు వెంకటాపురం మార్గం పూర్తిగా నిలిచిపోవడంతో లారీలన్నీ చర్ల మండల కేంద్రం మీదుగా భద్రాచలం పట్టణానికి వైపు వెళుతున్నాయి.అయితే ఈ లారీల రాకపోకలు ప్రజల ప్రాణాల పాలిట ప్రమాదంగా మారాయానే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే మండల కేంద్ర పరిస్థితి ఇలా ఉంటే అటు వెంకటాపురం నుంచి ప్రయాణికులు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నట్టు తెలుస్తుంది ఎమర్జెన్సీ పరిస్థితిలో కూడా లారీలు దారి ఇవ్వడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు అత్యవసర పని నిమిత్తం భద్రాచలం వంటి పట్న ప్రాంతాలకు వెళ్లేవారు లారీల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు.ఇసుక లారీలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ అధికారులు కానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోవడంలేదని సామాన్య ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు ప్రజల ప్రాణాల కంటే ఇసుక ర్యాంపులే ముఖ్యమా అంటూ మండిపడుతున్నారు.. ప్రజలుగా తాము ఇంత ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ఏ ఒక్కరిలో కూడా కనీస చలనం లేదని ఇదేం పరిపాలన అంటూ మండిపడుతున్నారు. ఇసుక లారీలతో రోడ్లు ఎక్కడికక్కడ తీవ్రంగా ధ్వంసం అవుతున్నాయి అయినప్పటికీ ఆర్ అండ్ బీ అధికారుల్లో ఎలాంటి చలనం లేదని మండిపడుతున్నారు...

**తీవ్రంగా నష్టపోతున్నాం స్పందించండి సారు...**

రోడ్ల పక్కన చిన్నాచితక చిరు వ్యాపారం చేసుకునే తాము



ఇసుక లారీల వల్ల వచ్చే దుమ్ము దూళితో తీవ్రంగా నష్టపోతున్నామని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..అప్పులు తెచ్చి పెట్టుబడి పెడుతుంటే అవన్నీ ఇసుక లారీల వల్ల వచ్చే దుమ్ము ధూళి పాలవుతున్నాయని అంటున్నారు... గతంలో ఇలాంటి సందర్భాలను అప్పటికి నాడు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారని కానీ నేడు ఏ అధికారి కూడా ఇసుక లారీల పట్ల నోరు తెరిచి మాట్లాడడం లేదని దీంతో ఇసుక లారీలు, ఇసుక ర్యాంపులు నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అంటున్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి కట్టడి చర్యలు చేపట్టాలని చిరు వ్యాపారులతో పాటు ప్రజలు ప్రయాణికులు వేడుకుంటున్నారు....

# సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజ



అంబర్పేట్: జూలై 10( నిజం చెపుతాం )ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అంబర్పేట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తా లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజలంతా కూడా ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు దేవస్థానం కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అరుదైన శస్త్ర చికిత్స...

**- నిరుపేద రాలికి భద్రాద్రి జిల్లాలో తొలిసారిగా లాప్రోస్కోపి ఆపరేషన్...**
**- పేద ప్రజలు, మరియు ఉన్నత అధికారుల మన్ననలు పొందుతున్న భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యులు...**

భద్రాచలం జులై 10 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలోఎక్కడ లేని విధంగా సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ, ఆధ్వర్యంలో, వారి పర్యవేక్షణలో డాక్టర్ వెంకట్ బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన పెరుమళ్ళ రమణ అనే మహిళకు గాలి బ్లాడర్ స్టోన్స్ ఆపరేషన్ లాప్రోస్కోపిక్ పద్ధతులు విజయవంతంగా సక్సెస్ చేశారు, ఈ ఆపరేషన్ కోసం పెరుమళ్ళ రవణ కుటుంబ సభ్యులు ఎన్నో రోజులుగా ఎంతో ఇబ్బంది పడుతూ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయిస్తే సుమారుగా ఆపరేషన్ రెండు లక్షల ఖర్చు అవుతుందని చెప్పగా, వారి ఆర్థిక స్తోమత సరిపోక భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ,ని సంప్రదించగా వెనువెంటనే స్పందించి ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఉచితంగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గురువారం లాప్రోస్కోపిక్ సర్జరీ చేపించారు, వాళ్ళ కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంతో ప్రభుత్వ ఏరియా వైద్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.





# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కేశంపేట జూలై 10(నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో షేక్ హుస్సేన్ తండ్రి బురాన్ నిన్న రాత్రి మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న యువ నాయకులుప్రేమ్ కుమార్ గౌడ్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్రక్రియల నిమిత్తం 5000 రూపాయలు అందజేశారు,మానవత్వాన్ని చాటుకున్న టిఆర్ఎస్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ కు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగన్మోహన్ రెడ్డి ,దశరత్ ,కర్నేకోట నరేష్ , ఎండి .ఖాజాపాష , ఎండి.మహ్మద్ ,మాధవ్ , ఎండి. తక్రుబ్ పాల్గొన్నారు

# పదివేల రూపాయలు పెట్టి కొంటేహాని రోజులుహాని చేయవా..?

**- భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో నాసిరకపు సైకిలను అమ్ముతున్న రమాదేవి సైకిల్ షాప్**

భద్రాచలంజులై10(నిజంచెపుతా%శీ%న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచల పట్టణంలో బస్టాండ్ కాంప్లెక్స్ లో ఎన్నో సంవత్సరాల నుంచి సైకిల్ వ్యాపారం చేస్తూ గిరిజన ప్రజలను మోసం చేస్తు గిరిజన ప్రజల రక్తాన్ని పీల్చుకుంటూ కోట్లకు పడగెత్తిన రమాదేవి సైకిల్ షాప్ యాజమాన్యం. 26%-06-%2025 తేదీన భద్రాచలం పట్టణానికి చెందినటువంటి.పాయం కృష్ణకుమారి అను మహిళ తిని తినకహాండ్రి లేనిహాన మనవడినీ సంతోషపరచడానికి సైకిల్ కొనడానికి డబ్బులు దాచిపెట్టుకొని, పుట్టినరోజు సందర్భంగా తన మనవడికి సైకిల్ కొనడానికి తాను తన కూతురు మనవడు వెళ్లడం జరిగింది. రమాదేవి సైకిల్ షాప్ నందుఉ న్నటువంటి యజమానిరాలు అభం శుభం తెలియని చిన్న పిల్లవాడికి తన దగ్గర ఉన్నటువంటి నాసిరకపు సైకిలను ఇదే కంపెనీ సైకిల్హాపిల్లలంతా ఇదే సైకిల్ కొంటున్నారు నువ్వు కూడా కొనుక్కో అంటూ పిల్లగాడని మోసపూరితమైన మాటలు చెప్పి తాను తను దగ్గర ఉన్నటువంటి నాసిరకకు సైకిలను అక్షరాల 10000 రూపాయలు కి సైకిల్ అమ్మడం జరిగినది. సైకిల్ కొనుక్కుని సంతోషంగా ఇంటికి తిరిగి వచ్చిన పిల్లాడికి ఆ సంతోషం ఎన్నో గంటలు మిగల్లేదు తెచ్చిన మూడు రోజులకే సైకిలు పాడైపోవడం జరిగినది, దానిని రమాదేవి సైకిల్ షాప్ యాజమాన్యానికిఫోన్ చేసి అడగగా ఆ సైకిల్ రిపేర్ చేసే టెక్నీషియన్హాలేదు వారం రోజుల తర్వాత తీసుకురండి చేసి పెట్టే బాధ్యత నాది అని హామీ ఇవ్వడం జరిగినది. వారం రోజుల తర్వాత తీసుకెళ్తే ఈ వస్తువు పనిచేయదు పాడైపోయింది కొత్త వస్తు వేయాలంటే 2500 రూపాయలు అవుతది. సైకిళ్ళకి ఎటువంటి వారంటీలు ఉండవు అని డబ్బులు ఇస్తేనే సైకిల్ బాగు చేస్తాననిహాపిల్లవాడి మామయ్యతో రమాదేవి సైకిల్ షాప్ యజమాని దురుసుగా చిరాగ్గా సమాధానంహాచెప్పడం జరిగింది.. తన మామయ్య సైకిల్ షాప్ యజమానిని పాడైపోయిన వస్తువు తీసేసి మామూలు సైకిల్ లాగా చేయండి అని బతిమిలాడాడు. యజమాని డబ్బులకి కక్కుర్తి పడి సరే దీనిని 500 రూపాయలు ఇవ్వుహామాములు సైకిల్ లాగా చేసి ఇస్తాను అని మరలా హామీ ఇచ్చాడు. ఇచ్చి రెండు రోజుల తర్వాత ఫోన్ చేసి సైకిలు బాగు చేయడం జరిగినది వచ్చి తీసుకెళ్ళు అని పిల్లవాడి మామయ్యకి ఫోన్ చేసి రమాదేవి సైకిల్ షాప్ యజమాని తెలపడం జరిగినది. తన మామయ్య సైకిల్ షాప్ వద్దకు వెళ్లి తను ఒప్పుకున్నటువంటి 500 రూపాయలు యజమానికి ఫోన్ పే ద్వారా చెల్లించడం జరిగినది. డబ్బులు కట్టి సైకిల్ తీసుకెళ్లిన పది నిమిషాలకే మరల ఇంకొక వస్తువు పాడైపోవడం జరిగినది. వెంటనే సైకిల్ షాప్ వద్దకు సైకిల్ తీసుకొని పాడైపోయిన వస్తువుని యజమానికి చూపెట్ట గా ఈ వస్తువు పాలైపోయింది మరల 15 వందల రూపాయలు ఇవ్వు బాగు చేసి పెడతాను అని యజమాని వాళ్ళ మామయ్యతో అన్నారుహాదేంటి ఇప్పుడే బాగు చేసావు 500 రూపాయలు తీసుకున్నావు మళ్ళీ ఇంకొక వస్తువు పాడైపోయింది ఇట్లాంటి నాసిరక్క వస్తువులు ఎందుకు అమ్ముతున్నావు అని ప్రశ్నించగా నేను అమ్మే వస్తువుకి




ఎటువంటి వారంటీలు గ్యారెంటీలు ఉండవు, నన్ను ఏ అధికారి అయినా ఏమి చేయలేడు. మాకు సంబంధించిన అధికారులకు మేము భారీగా ముడుపులు చెల్లిస్తున్నాము మీ దిక్కున చోట చెప్పుకో అంటూ పిల్లవాడిని, వాళ్ల మావయ్యకి సమాధానం చెప్పడం జరిగినది.గిరిజన ఏజెన్సీ లాంటి.ప్రాంతంలోహానాసిరకవు సైకిల్ తయారీ రమాదేవి సైకిల్ షాపు పై స్టేట్ అండ్ డిస్టిక్ క్వాలిటీ చెకప్ అధికారులు. ఏజెన్సీ అధికారి అయినటువంటి ఐ టి డి పి ఓ, జిల్లా ఎస్పీ , జిల్లా కలెక్టర్ తక్షణమే రమాదేవిహాసైకిల్ షాప్ ను సీజ్ చేసి యజమానిపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకునిపిల్లవాడికి న్యాయం జరిగేలా చూడగలరు.

# “ప్రేమ్”తో.. ప్రసాద్.!

- 400 గజాలకు అనుమతి ఇచ్చిన చిరుద్యోగి
- పెద్ద ఎత్తున ఉన్నతాధికారి సంతకం ఫోర్జరీ.?
- “లక్డారం” లో కారోబార్ లంచావతారం
- కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసిన ఘనుడు.?
- కారోబార్ ను ప్రలోభ పెట్టిన వార్డ్ సభ్యుడు.?
- తెరవెనుక మాజీ సర్పంచ్ భర్త.!
- భయంతో యాక్షన్ కి వెనుకాడుతున్న కార్యదర్శి.?
- గ్రామంలో పెద్ద ఎత్తున నకిలీ పర్మిషన్లు.??
- లక్డారం లో పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ నిధుల గల్లంతు.??
- జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువు




పటాన్ చెరు జూలై 10(నిజం చెపుతాం)ఓ గ్రామ పంచాయతీలో అతనో చిరుద్యోగి, ఆ గ్రామంలో పెద్ద ఎత్తున ప్రభుత్వ భూములు ఉండడంతో కొందరు నాయకులు ఎలాగైనా ఆ భూములను ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో ఆ చిరుద్యోగిని ప్రలోభ పెట్టి అతడి ద్వారా గ్రామ కార్యదర్శి సంతకాన్ని సైతం ఫోర్జరీ చేపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఆ చిరుద్యోగి ఒకసారి ముడుపులకు అలవాటు పడి ఏకంగా దొంగ సంతకాల దుకాణాన్నే తెరిచి సుమారు 60 వరకు కార్యదర్శి సంతకాలు ఫోర్జరీ చేపించి పెద్ద ఎత్తున దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇతన్ని ఈ అవినీతి కంపులో ఇరికించింది ఆ గ్రామానికి చెందిన ఆ వార్డు సభ్యుడు దళిత వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో అతను సైతం పెద్ద ఎత్తున ప్రభుత్వ భూముల్లో పాగా వేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం చేప కింద నీరులా సాగుతూ ఉండడంతో ఆ చిరుద్యోగి గత రెండు నెలలుగా అజ్ఞాతవాసంలో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే అతను అంత పెద్ద నేరం చేసి తప్పించుకు తిరుగుతుంటే గ్రామ కార్యదర్శి మౌనంగా ఉండడానికి కారణం ఏమిటి.? ఒకవేళ ఆ చిరుద్యోగి నిజంగానే సంతకాల ఫోర్జరీ చేసినట్లయితే అతనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?? మరి అతనిపై చర్యలు తీసుకోవడంలో కార్యదర్శి మౌనం వహించడానికి కారణం ఏమిటి.?? మరో రెండు రోజుల్లో “నిజం” దినపత్రికలో “ప్రేమ్” తో.. ప్రసాద్..! సంచలన కథాంశం ప్రచురితం కాబోతుంది.

# బల్కంపేట ఎల్లమ్మ తల్లికి బంగారు భోనం...

గండిపేట్ జూలై 10 (నిజం చెపుతాం): బోనాల జాతరలో భాగంగా బల్కంపేట ఎల్లమ్మ తల్లికి గోల్కొండ మహంకాళి టెంపుల్ అమ్మవారి పూజారి, పోతులూరి వీరబ్రహ్మేంద్ర విశ్వకర్మ సేవా సమితి అడ్వైజర్ సాయిబాబా చారి, గోల్కొండ అధ్యక్షులు శ్రీకాంత్ ఆచారి, ఉపాధ్యక్షులు సురేష్ చారి ఆధ్వర్యంలో అమ్మవారికి బంగారు బోనం తో పాటు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో శివ చారి మధులక్క, మనోజు, మల్లేష్ చారి, యాదగిరి చారి, కిట్టు, సంతోష్, కన్నా తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అరుదైన జబ్బుకు శస్త్ర యశోదలో చికిత్స




నల్లగొండ, జులై 10: అరుదైన జబ్బుతో బాదపడుతున్న రోగికి ప్రపంచ స్థాయిలో చికిత్స అందించి రోగి ప్రాణాలు కాపాడినట్లు మలక్ పేట యశోద హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ రంగ సంతోష్ కుమార్లు తెలిపారు. వారు బుదవారం జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చిట్యాల మండల కేంద్రానికి చెందిన గౌరు అరుణ కుడిబుజానికి తీవ్రమైన నొప్పి, వాపుతో బాదపడుతూ తమ ఆస్పత్రి అయిన యశోద మలక్ పేటకు వచ్చిందన్నారు. పరిక్షలు నిర్వహించిన తర్వాత ఆమెకు రెహమటటైడ్ ఆర్రిస్టిస్(రక్తనాళాలకు సంబందించిన) వ్యాదితో బాదపడుతున్నట్లు గుర్తించామన్నారు. కుడి బుజంలో ఉన్న రక్తనాళాలు చిట్లిపోయి రక్తస్రావం అయ్యి నొప్పి తీవ్రంగా ఉందన్నారు. ఈ నేపద్యంలో ఆమెకు వెంటనే సర్జరీ చేసి చిట్లిపోయిన రక్త నాళం వద్ద స్టంట్ను ఏర్పాటు చేసి తిరిగి సక్రమంగా రక్తప్రసరణ జరిగే విదంగా వైద్యం అందించి ప్రాణాలు కాపాడి నట్లు తెలిపారు, కనీస అవగాహన లేకపోవటంతో కొన్ని సార్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస్, ఏనుగు వాసుకిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణిమ సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

- ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల సాన్నిధ్యం



షాద్ నగర్ జులై 10 (నిజం చెపుతాం )బీగురు పౌర్ణిమ పుణ్యదినాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ 6వ వార్డు సాయిబాబా కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజానంతరం ఇద్దరు నాయకులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురు మహిళలకు చీరలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ు “గురువు ఆశీస్సులు లేని జీవితం అనర్థకమైనది. గురుపౌర్ణిమ అనేది మన జీవితాల్లో సత్సంగతికి, ఆధ్యాత్మికతకు గుర్తింపు ఇచ్చే పర్వదినం. ఈరోజు సద్గురువు సాయిబాబా ఆశీస్సులతో అందరికీ శాంతి, సౌఖ్యం కలగాలి” అంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలను సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, శేష సాయి దేవాలయం చైర్మన్ డాక్టర్ విజయకుమార్, సభ్యులు కమ్మదనం సుధాకర్, ఈగ వెంకట్రామిరెడ్డి, తదితర ప్రముఖులు ు తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బస్వం, కుమార్ గౌడ్, శ్రీశైలం గౌడ్, రఘు మారెడ్డి, నల్లమోని శ్రీధర్, మంగ అశోక్, నీరటి వాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తిమయం గా సాగిపోగా, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, గురుపౌర్ణిమ మహాత్మ్యాన్ని గుర్తు చేసుకుంటూ సాయిబాబా ఆశీస్సులు పొందారు

# విద్య ద్వారా నే మనిషి మహోన్నత్తుడు గా మారగాలడు





- పాఠశాల విద్యార్థుల కు బ్యాగ్ పుస్తకాల పంపిణి
- సామజిక అభివృద్ధి దిశ గా అందరం అడుగులు వెయ్యాలి
- బ్యాంకు అఫ్ మహారాష్ట్ర అధికారి కాడే స్వామి

తలమడుగు జులై 10( నిజం చెపుతాం ప్రతినిధి ): ప్రస్తుతం ఉన్న కాలం లో చదువే మన స్థాయిని నిర్ణయిస్తుంది అని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ అన్నారు గురువారం కొత్తూరు గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బ్యాంకు అఫ్ మహారాష్ట్ర అధికారి కాడే స్వామి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్లు పుస్తకాలు పెన్నులు అందజేశారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో అతిథులు మాట్లాడుతూ జీవిస్తున్న సమాజానికీ తన వంతుగా ఏదయినా మంచి చెయ్యాలనే కోరిక తపన ఉన్న వారు కాడే స్వామి అని తన సంపాదనలో కొంత భాగం ప్రత్యేకంగా సామజిక కార్యక్రమలకు ముఖ్యం గా పేద విద్యార్థులకు వివిధ రూపాలలో సహాయ సహకారాలు అందించడం తన గొప్పదనానికి నిదర్శనం అని తెలిపారు రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ చెప్పిన విధంగా విద్య వల్లే మనిషి మహోన్నత్తుడు గా మారగలాడు అనే సిద్ధాంతాన్ని నమ్మి దానికి అనుగుణంగా వెళుతున్నా కాడే స్వామి నేటి సమాజం లో అందరికి ఆదర్శప్రాయుడు అని గత కొన్ని సంవత్సరాల నుండి గిరిజన గ్రామాల్లో సామాజిక సేవ చెయ్యడం తన గొప్ప సంకల్పనికీ నిదర్శనం గా నిలవడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో మాల సంక్షేమం సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాఘవేంద్ర పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంధర్ రెడ్డి రిటైర్డ్ టీచర్ అశోక్ మాజీ సర్పంచ్ ముల్కల రాజేశ్వర్ మాజీ ఎంపీటీసీ చంటి నేతుల గంగన్న కళ్యాణ్ రెడ్డి శేకర్ గంగాసింగ్ దేవన్న తదితరులు పాల్గొన్నారు

# టీఎన్జీవో ఎస్ సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ముజీబ్ బాయ్ బర్త్డే వేడుకలు...

గండిపేట్, జూలై 10 (నిజం చెపుతాం): టీఎన్జీవోఎస్ సెంట్రల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, సేవ రత్న డాక్టర్ (హుసేని) ముజీబ్ భాయి బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్, ప్రధాన కార్యదర్శి కే. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, టీఎన్జీవోస్ నీలోఫర్ హాస్పిటల్ యూనిట్ అధ్యక్షులు గోపాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి జోయల్, కోశాధికారి జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ తో పాటు యూనిట్ సభ్యులు పాల్గొని బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి !!

- నియోజకవర్గంలోని యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలి
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు - గుర్రం రాజారామ్ రెడ్డి

జన్నారం,జులై 10,(నిజం చెపుతాం న్యూస్) బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు ఈనెల 12 శనివారం రోజున 60కి పైగా ప్రముఖ కంపెనీలతో ఏఎంకె ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాను నియోజకవర్గ నిరుద్యోగ యువతీ, యువకులు రాజకీయ పార్టీలకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఈరోజు జన్నారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్రం రాజారామ్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,మాజీ మండల అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్,బాలసాని శ్రీనివాస్ గౌడ్,రాగుల శంకర్,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,బాణావత్ రాములు,రాజు నాయక్,దినేష్ నాయక్,కొండుకూరి ప్రశాంత్,దుమాళ్ళ ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.






# మండలానికి వస్తున్న మంత్రులకు సమస్యల స్వాగతం

- గ్రామీణ ప్రాంతాలలో బస్సుల సౌకర్యం పై జర దృష్టి పెట్టండి సారు..

మాడ్గుల జులై 10( నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్రంలోనే మాడ్గుల మండలం అంటేనే కాంగ్రెస్ పార్టీ అగ్రవర్ణ నాయకుల కబంధ హస్తాలలో చిక్కుకుందని ఇలాంటి ప్రాబల్యం ఉన్న మండలంగా చెప్పుకోవచ్చు కానీ మండల అభివృద్ధిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో ఉందని మండల ప్రజలు లోలోపల కుంగిపోవడం గమనార్హం.మాడ్గుల మండల కేంద్రానికి చెందిన దివంగత నేత కేంద్ర మాజీ మంత్రివర్యులు నిరుపేదల పక్షపాతి సూదిని జైపాల్ రెడ్డి ఉన్న తరుణంలోనే మాడ్గుల గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన నేతగా పేరు ఉన్న ఆ స్థాయిలో మండలం అభివృద్ధి పథంలో దూసుకు పోవడంలో వెనుకంజలోనే ఉంది.మాడ్గుల ప్రాంతంపై మంచి అవగాహన ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి,దివంగత జైపాల్ రెడ్డి సోదరుడు సూదిని పద్మా రెడ్డి అల్లుడిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాడ్గుల మండల అభివృద్ధికి అత్యధికంగా ప్రాధాన్యత ఇస్తున్న గ్రామీణ ప్రాంతాలలోని మట్టి రోడ్లను బీటి రోడ్లుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయకపోవడం వల్ల స్థానిక నాయకుల పనితీరుపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తుండడం గమనార్హం.మాడ్గుల మండలంలోని పలు గ్రామాల మీదగా బస్ సౌకర్యం లేక సామాన్య ప్రజలు,విద్యార్థిని, విద్యార్థులు చదువు కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడానికి అనేక ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న స్థానిక నాయకులు మాడ్గుల మండల అభివృద్ధి పురోగతి కోసం రోడ్ల అభివృద్ధితో పాటు బస్సు సౌకర్యం కల్పించేందుకు మంత్రుల దృష్టికి తీసుకెళ్లాలని మండలవాసులు కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వ కీలక శాఖలలో ఖాళీగా ఉన్న వివిధ స్థానాలలో ఉద్యోగులను నియమించి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందే విధంగా స్థానిక నాయకులు మంత్రుల దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

తలమడుగు జులై 10( నిజం చెపుతాం ప్రతినిధి ): సమాజంలో గురువు పాత్ర సమున్నతం అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు గురువారం ఖోదదు గ్రామం లోని బాజీరావ్ బాబా ఆలయంలో నిర్వహించిన గురు పూర్ణిమ పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం నీకి ముఖ్య అతిథి గా హాజరు అయ్యారు విచ్చేసి బాబాకు ప్రత్యేక పూజలు చేశారు ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ కు గ్రామస్తులు డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం బాజీ రావ్ బాబా ఆలయం లో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ గురు పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు మనుషులకు ఏది మంచి ఏది చెడు అనేది చూపుతూ మనిషికి మంచి మార్గం అందించే వారే గురువులు అని అటువంటి గురువులను ఎన్నటికీ మరువొద్దు అని అన్నారు అనంతరం ఎమ్మెల్యే కు ఆలయ సభ్యులు భక్తులు శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమనీకి పెద్ద ఎత్తున భక్తులు హాజరు అయ్యారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తోట వెంకటేష్ మెట్టె కిరణ్ కుమార్ పిడుగు అభిరామ్ రెడ్డి ముడుపు కేదారిశ్వర్ రెడ్డి నిత్యాడీ గంగాధర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆనంద్ రావ్ నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీఓ గా బాధ్యతల స్వీకారణ

తలమడుగు జులై 10( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండల నూతన ఎంపీడీఓ గా శంకర్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా గురువారం అధికారులు నాయకులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం తో స్వాగత పలికారు ఇక్కడ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన శేకర్ నేరడిగొండ ఎంపీడీఓ గా బదిలీ కాగా



అయన స్థానం లో శంకర్ ను తలమడుగు ఎంపీడీఓ గా బదిలీ చేశారు అధికారుల నాయకుల ప్రజల సహకారం తో మండలాన్ని అభివృద్ధి చేసే విధంగా ముందుకు వెళ్లడం జరుగుతుంది అని గతం లో ఇక్కడే పని చేసిన అయన మళ్ళీ పదోన్నతి పై ఇక్కడికి రావడం చాలా సంతోషం అని అయన తెలిపారు

# ఎస్సై కు ఘన సన్మానం

నేరడిగొండ 10,(నిజం చెపుతాం న్యూస్) నేరడిగొండ నూతన ఎస్సైగా బాధ్యత చేపట్టిన ఇమ్రాన్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్నానించిన మండల వడ్డెర సంఘా నాయకులు బొంతుకుల శ్రీను, బోదాసు శంకర్, నారాయణ, దండుగుల మల్లేష్, గొగుల సితారాం, కుంచపు గోవింద్, శివరాత్రి శేఖర్ తదితరులు పాల్గొన్నారు




# డప్పు వాయిద్యాల తో ఆవు అంతక్రియలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

బజార్హత్నూర్ 10,(నిజం చెపుతాం న్యూస్) బజార్హత్నూర్ మండల కేంద్రంలోని శివాలయానికి చెందిన ఆవు కన్నుమూయాగా, ప్రత్యేక పూజలతో ఆవు అంత క్రియలు నిర్వహించారు భక్తులు.. 20 సంవత్సరాల క్రితం సబ్బిడి పుష్పలత, నంది కుమార్ కుటుంబ సభ్యులు ఆలయానికి అవును విరాళం అందించగా, 16 దూడలకు జన్మనిచ్చి రెండు శతాబ్దాలుగా ఆలయంలో ధూప, దీప, నైవేద్యాలకై, ఆదాయాన్ని సమకూర్చిన ఆవు కన్ను ముయడంతో గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామస్తులంతా కలిసి డప్పు వాయిద్యాలతో ఆవు అంత క్రియలు ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.



# క్షయ వ్యాధి లక్షణాలివే డాక్టర్ సుమలత

ఇచ్చోడ జులై 10,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని ఆరోగ్యం పాఠశాలలో భాగంగా గురువారం ఇచ్చోడ ఉన్నత పాఠశాలలో జిల్లా టీభీ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ సుమలత విద్యార్థులకు అవగాహన కల్పించారు. కేవలం దగ్గు ఒకటే టీభి లక్షణం కాదని, తెమడకూడిన దగ్గు, రక్తం పడటం, అలసట, నిరసం కూడా క్షయ వ్యాధి లక్షణాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, హెచ్ఎం ప్రసాద్, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అస్తవ్యస్తంగా ప్రధాన రహదారి

ఇచ్చోడ జులై 10,(నిజం చెపుతాం న్యూస్) ఇచ్చోడ మండల కేంద్రంలోని టీచర్స్ నగర్, అశోక్ నగర్, కాలనీలకు మరియు ఇచ్చోడ బస్ స్టాప్ వెళ్లే రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతిని గుంతలు, బురదమయంగా మారింది. నిత్యం ఆరోడు పై ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీ వాసులకు ప్రధానంగా వెళ్లి రహదారి అధ్వానంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు ,ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే బాగు చేయాలని కోరుతున్నారు.



# దండు మల్కాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా ముదిగొండ వెంకటేష్

చౌటుప్పల్,జులై 10(నిజం చెపుతాం):బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో దండు మల్కాపురంలో గ్రామ నూతన కన్వీనర్ గా ముదిగొండ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు.ఈ సందర్బంగా వెంకటేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను దండు మల్కాపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మరియు చౌటుప్పల్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్ దండు మల్కాపురం బిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరికీ నా ధన్యవాదాలు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. నాతోపాటు నన్ను అన్ని విధాలుగా ముందుకు నడిపిస్తానని పార్టీ బలపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ జొన్నగంటి



గోపాలు,వెంకటేష్,సిలివేరి వెంకటేశు, బుర్ర జంగారెడ్డిగూడెం యూత్ కన్వీనర్ చామట్ల పరమేష్ సోషల్ మీడియా కన్వీనర్ గుర్రం శివకుమార్, మల్కాజ్గిరి శ్రీశైలం,గ్రామ ప్రచార కార్యదర్శి రాచర్ల వెంకటేష్,పబ్బు శివ తదితరులు పాల్గొన్నారు.

# గురు పూర్ణిమ సందర్భంగా సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**- పొలాస నరేందర్,మాజీ సర్పంచ్,బిఅర్ ఎస్ నాయకులు**

వేములవాడ,జులై 10,(నిజం చెపుతాం)వేములవాడ పట్టణం దిన,దినము అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,అందరికీ ఉపాధి అవకాశాలు కలగాలని,ప్రజలందరు



ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో ఉండాలని,ప్రజలకు బోగ బాగ్యాలు,సిరిసంపదలు లభించాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగుండాలని శ్రీ షిర్డీ సాయిబాబాను పొలాస నరేందర్ వేడుకున్నారు.శ్రీ షిర్డీ సాయిబాబా భక్తులకు,నిర్వాహకులకు సాయిబాబా గురు పూర్ణిమ సందర్భంగా నరేందర్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు

**- జిల్లా కలెక్టర్.అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 10 (నిజం చెపుతాం) జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం బాసర ఆర్జీయుకేటి (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)ని సందర్శించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఛాంబర్‌లో అధికారులు, బోధన సిబ్బందితో సమావేశమై, విద్యార్థులకు అందిస్తున్న బోధన, వసతులపై సమీక్ష నిర్వహించారు. ప్రవేశాల ప్రక్రియ, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రవేశాల ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. బోధనేతర సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన కలెక్టర్, బాసర ఐఐఐటి దేశానికే గర్వకారమని, విద్యార్థులే యూనివర్సిటీకి బ్రాండ్ అంబాసిడర్లు అని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బోధన, భోదనేతర అంశాల్లో సమీక్షలు నిర్వహిస్తూ, సమస్యలు తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వర్క్‌షాపుల స్థితి, అకడమిక్ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్, నైపుణ్యాభివృద్ధి ప్రధానంగా ఉండేలా విద్యా బోధన సాగాలన్నారు. గేట్, సివిల్స్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రరీ సహాయంతో కోచింగ్ అందిస్తున్నట్టు చెప్పారు. ఆగస్టు లో భోజనశాలకు కొత్త గుత్తేదారు



నియమిస్తామని, భోజనశాల విస్తరణతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులకు అందిస్తున్న వసతులను పరిశీలించారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' పనులను పరిశీలించి, విద్యార్థుల అభిరుచికి అనుగుణంగా మంచి తినుబండారాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి గోవర్ధన్, ఓ ఎస్ డి మురళి దర్శన్, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ శ్రీనివాస్, ఆర్డీఓ కోమల్ రెడ్డి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఎంపిడిఓ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 10 (నిజం చెపుతాం) బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు గురువారం కలెక్టర్ బాసర ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలతో కలెక్టర్‌ను సత్కరించారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని నిర్వహిస్తూ చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు శుద్ధమైన తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. క్యూలైన్లు, ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్, రద్దీ నియంత్రణపై అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రత పెంచడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్య బృందాలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస సదుపాయాలు కల్పించాలని సూచించారు. గోదావరి స్నానఘట్టాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ భద్రతకు అధిక




ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజినీరింగ్, పోలీసు అధికారులకు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఎవ్వరూ వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భక్తులు బట్టలు మార్చుకునేందుకు తగిన గదులను ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం తిరుమల తిరుపతి దేవస్థాన వసతిగృహాన్ని కలెక్టర్ పరిశీలించి, మరమ్మత్తుల నిర్మాణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, ఇన్‌చార్జి డిఆర్‌డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో అశోక్, పోలీసులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో నిర్మల్ జిల్లాకు గుర్తింపు

**- రాష్ట్రవ్యాప్తంగా మహిళా సాధికారికానికి ఆదర్శంగా నిలిచిన నిర్మల్**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జులై 10 (నిజం చెపుతాం)ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి. అనసూయ సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళల సాధికారికంలో నిర్మల్ జిల్లా రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలుస్తోందని, బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు వంటి అంశాల్లో నిర్మల్ జిల్లా అగ్రగామిగా ఉందని అన్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లా మహిళా సంఘాలు నిర్మల్‌ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాల్ని నిర్మల్ జిల్లా మహిళలు సమర్థవంతంగా వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, నిర్మల్ మహిళా




సంఘాలు అన్ని రకాల రుణాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్ధి చెందుతున్నాయి. బ్యాంకు లింకేజీ, రుణాల వితరణ, వసూలు లలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ఇప్పటికే ఎన్నో అవార్డులు కూడా సాధించాయని పేర్కొన్నారు. ఈ వేడుకలో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గంగామణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మహిళా సంఘాల బృందాలు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన గ్రామ యూత్

లోకేశ్వరం, జులై 10 (నిజం చెపుతాం)లోకేశ్వరం మండలం సాత్గాం గ్రామ యూత్ అధ్యర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, , కాంపాక్స్ బాక్సులను అందజేశారు.పాఠశాలలో చదువుతున్నా విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను గ్రామ యూత్ సభ్యుల తరపున కల్పిస్తామన్నారు. మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులలో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, నేడు ప్రతి పరీక్షల్లో వారు సత్తా చూపిస్తున్నారని గుర్తు చేశారు.ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు.ప్రధానోపాధ్యాయులు



రాజేందర్ ఉపాధ్యాయులు గ్రామస్తులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# బ్రహ్మేశ్వర ఆలయంలో గురు పౌర్ణమి వేడుక

లోకేశ్వరం,జులై 10 ( నిజం చెపుతాం) లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గంగానది నది ఒడ్డున బ్రహ్మేశ్వర్ శివాలయ సమీపంలో గురువారం గురుపౌర్ణమి వేడుక సందర్భంగా స్వర్గీయ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సత్యానంద సరస్వతి స్వామి విగ్రహ ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనలు స్వీకరించిన ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్,శ్రీ శ్రీ శ్రీ సత్యానంద బాలయోగి, ఆధ్వర్యంలో ప్రతి గురు పౌర్ణమి వేడుకలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో. ఆలయ కమిటీ సభ్య. మహారాష్ట్ర మిగతా జిల్లాల నుండి భక్తులు వస్తారు. చుట్టుపక్క గ్రామాల భక్తులు తదితరులు.

# శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

వేములవాడ,జులై 10,(నిజం చెపుతాం)శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలలో వ్యాస పూర్ణిమ సందర్భంగా గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ రాజ రాజరాజేశ్వర దేవస్థాన పాల్గొన్నదేవస్థాన కార్యనిర్వహణ అధికారి రాధాబాయి ప్రసంగిస్తూ వ్యాసమునీంద్రుని గొప్పతనాన్ని మరియు గురువు యొక్క విశిష్టతను తెలుపుతూ,సనాతన ధర్మ వైభవాన్ని తెలిపారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీహరిశర్మ ప్రసంగిస్తూ విద్యార్థులను చెడు అలవాట్లకు ఆకర్షితులు కాకుండా బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలను పొందాలని ఉద్బోధించారు. దీనిలో భాగంగా పూర్వ విద్యార్థి కొంకటి సుభద్ర బాలకిషన్ విద్యార్థి గురువులు చెప్పిన మాటలను పాఠాలను సరిగ్గా విని మంచి ఉద్యోగాలను సంపాదించాలని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా చదువులో ప్రతిభ చూపిన పదిమంది విద్యార్థులకు నగదు పురస్కారం బహుకరించి ప్రోత్సహించారు. విద్యాసంస్థల ఏఈఓ జయకుమారి గారు బాగా చదవాలని సూచించారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మల్లారెడ్డి మాట్లాడుతూ పూర్వ



విద్యార్థుల గొప్పతనాన్ని తెలుపుతూ విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. దీనిలో విశిష్ట అతిథులు సముద్రాల వేణుగోపాలచార్యులు, ఎర్రోజు వెంకటేశ్వర్లు మరియు వైస్ ప్రిన్సిపల్ రమాదేవి కార్యనిర్వాహణ ఏఈఓ జయకుమారి సూపరింటెండెంట్ శ్రీనివాస్ శర్మ అధ్యాపకులు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసు"క"రువు"

### - ఇసుక లేక ఇల్లు కట్టలేని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులు

మహదేవపూర్ – పలిమెల(భూపాలపల్లి) జులై 10, (నిజం చెపుతాం)పలిమెల మండలం పంకెన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ముందుకు కదలట్లేదు. ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇసుక లేకపోవడంతో అవస్థలు పడుతున్నామంటూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు వాపోతున్నారు. మండలంలో పంకెన గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రకటించి గ్రామంలో 154 ఇల్లు మంజూరు చేసారు. అయితే ఇంటి నిర్మాణానికి ఇసుకే కరువు అయ్యింది అని గ్రామస్తులు వాపోతున్నారు. పంకెన గ్రామంలోనే ఇసుక క్వారీ ఉండి కూడా పంకెన ప్రజలు ఆ ఇసుకను నిర్మాణాలకు వాడుకోలేకపోతున్నారు. ఇసుక కోసం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు క్వారీ లోకి వెళితే కేసులు పెడతామని లబ్ధి దారులని, ఇసుక క్వారీ యాజమాన్యం బెదిరిస్తున్నారని అన్నారు. దీనిపై ఏ ఒక్క అధికారి



కూడా చర్యలుతీసుకోవడం లేదని వాపోతున్నారు. ఇక నైనా అధికారులు వెంటనే స్పందించి దీనిపై చర్యలు తీసుకోవాలని పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కోరుతున్నారు.

# ప్రాథమిక పాఠశాలని దత్తత తీసుకున్న ఎం.ఈ.ఓ.

మహదేవపూర్ (భూపాలపల్లి) జులై 10(నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలంలోని, రాపల్లికోట పాఠశాలని ఎంఈఓ బాల్నే ప్రకాశ్ బాబు మరియు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పురుషోత్తం రెడ్డి సందర్శించారు. విద్యార్థుల తల్లితండ్రులతో, గ్రామ పెద్దలతో సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం రాపల్లికోట పాఠశాలని దత్తత తీసుకుంటున్నట్టు ఎంఈఓ తెలిపారు. అదేవిధంగా పాఠశాల యొక్క సమస్యలు పరిష్కారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ యష్మీన్, కాంప్లెక్స్ సెక్రెటరీ ఎర్రయ్య, కాంప్లెక్స్ సిఆర్పి రాజయ్య, గ్రామస్తులు కాత్రేవుల నవీన్, కాటవేని రాజయ్య, తిరుపతి, రాజాబాపు, గుండాల



నిలయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే జీఎస్సార్

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 10: భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కటంగూరి రాంనరసింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాగా, పార్టీలో చేరిన వారిలో దూడపాక కొమురయ్య, సరిగొమ్ముల సమ్మయ్య, సరిగొమ్ముల రాజేశం, గడ్డం సారయ్య ఉన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్



పార్టీ చేరినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భూపాలపల్లిలో నియోజకవర్గంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

# సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్.ఎల్ఎ కూనంనేని కి వినతి పత్రం

రామగుండం జూలై 10, నిజం న్యూస్ హైదరాబాద్ లో సీపీఐ రాష్ట్ర కార్యాలయం మక్దూమ్ భవన్ పునః ప్రారంభోత్సవ సందర్భంగా, తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్ ఎల్ ఎ కూనంనేని సాంబశివరావుకి సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలకై సింగరేణి ఛైర్మెన్ సి.ఎం.డి బలరాం ప్రకటించినట్లుగా హైద్రాబాద్ లో..త్వరగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాట్లు చేయడానికి,తక్కువ పెన్షన్ పొందే విశ్రాంత ఉద్యోగులకు తెల్ల రేషన్ రేషన్ కార్డులు మంజూరు కొరకై,ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాలకై, కనీస పెన్షన్10,000 రూ. చెల్లింపు కై ప్రభుత్వాలతో.. చర్చించి పై సమస్యల పరిష్కరించాలని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు



మాధవ్ వినతి పత్రం సమర్పించారు.

# జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తో కలిసి దత్తాత్రేయ స్వామి పూజలో: డా. కొంగళి శ్రీకాంత్

జడ్చర్ల జూలై 10, (నిజం చెపుతాం) గురు పౌర్ణమి సందర్భంగా జడ్చర్ల టౌన్ లో దత్తాత్రేయ స్వామి దేవాలయం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ తో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్ భర్త వ్యాపారవేత్త నాగరాజు గారు యువ నాయకులు పాల్గొన్నారు



# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజున, మెగా..రక్తదాన శిబిరం

రామగుండం జూలై 10, (నిజం న్యూస్) కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని, రామగుండం నియోజకవర్గంలో సర్వోదయ సేవా కార్యక్రమంగా మెగా రక్తదాన శిబిరాన్ని రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో.. నిర్వహించారు.రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో రక్తదానం శిభిరం ప్రారంభించడంతో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ముందుకొచ్చి రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో.. మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,మిట్టపల్లి సతీష్,ఉరకొండ అపర్ణ, కోదూరి రమేష్,తదగొండ నరసన్న,తోట కుమారస్వామి,పాకాల నరసింహ



రెడ్డి, సిలువేరు అంజి,అందే రాజ్ కుమార్ చారి, కుదుముల సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక ఆదాయం





### - మహబూబాబాద్ జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ
### - ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా.

మహబూబాబాద్, జులై,10,టౌన్ రిపోర్టర్, హెచ్ ప్రవీణ్(నిజం న్యూస్)తేదీ.10.07.2025 గురువారం నాడు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 200 (రెండు) వందల ఎకరాలలో అన్ని మండలాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటే ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళాను నిర్వహించడం అయినది. ఆయిల్ పామ్ సాగు లాభాలు ఈ కింది విధంగా తెలియజేస్తూ ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళాను పండగ వాతావరణంలో నిర్వహించనైనది ఆయిల్ పామ్ సాగు ఎందుకుఆయిల్ పామ్ వలన ఎకరానికి నూనె రూపంలో రెండు వేల (2000) కిలోలు దిగుబడి వస్తుంది. సంప్రదాయ నూనె గింజల పంటల ద్వారా ఎకరానికి 250 కిలోల నూనె రూపంలో దిగుబడి వస్తుంది ప్రతి మనిషి రోజుకి ఆహారంలో వంట నూనెను 25 గ్రాములు ఉపయోగిస్తారు. అలా సాలీనా ఒక మనిషికి10 నుండి 12 కేజీల వంటనూనె అవసరం దేశీయంగా ఉత్పత్తి డిమాండుకు తగ్గట్టు లేదు కనుక, విదేశాల నుంచి వంట నూనెను ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేసి ప్రతి ఏటా దిగుమతి చేసుకుంటుంది కనుక వంట నూనెల ఉత్పత్తి పెంచే క్రమంలో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం చేపట్టి పలు రాయితీలను ఎకరానికి మొక్కలపై, బిందు సేద్యంపై, అంతర పంటల సాగుపై, యాజమాన్యానికి రూ. 50,000/- రూపాయలు రాయితీ ప్రోత్సాహాలు అందిస్తుంది వరి మొదలైన పంటల వలన ఇబ్బందులు

ఆయిల్ పామ్ పంట వలన లాభాలు అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన వరి పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందిమార్కెట్ లో వరి ఉత్పత్తులు ఎక్కువగా ఉన్నవి వరి, పత్తి, మిరప పంటల సాగుకు విత్తిన దగ్గర నుండి కూలీల ఖర్చు ఎక్కువ అలాగే బస్తాల బస్తాలు రసాయన ఎరువులు, కలుపు మందులు మరియు పురుగు మందులు ఎక్కువగా వాడతారు ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఖర్చు తగ్గును ఆంిిల్ పామ్ పంటకు అకాల వర్షాలు, గాలులు, వడగళ్లు వలన ఎలాంటి నష్టం జరగదు. ఈ పంటకు చీడపీడల బెడద చాలతక్కువ. కోతులు, కుక్కలు మరియు దొంగల బెడద లేదు. రవాణా, మార్కెట్, ప్రాసెసింగ్ సౌకర్యాలు మరియు గిట్టుబాటు ధర కలిగిన పంట ఆయిల్ పామ్ తోటలను 5 ఎకరాలకు భార్య, భర్తలు కలిసి చూసుకోవచ్చు. కూలీలు అవసరం లేదు. పురుగు మందులు, ఎరువులు వాడకం చాలా తక్కువ. తద్వారా మేలైన వాతావరణం, కాలుష్య రహిత మంచి గాలి, నీరు, భూసారం, సేంద్రియ పదార్థం మొదలైనవి పెరుగును గౌరవ శాసన సభ్యులు ఇల్లందు శ్రీ కోరం కనకయ్య గారు, శ్రీ లెనిన్ వత్సల్ టొప్పో, %×ూా.ా%., అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గారు మహబూబాబాద్ జిల్లా వారి తో పాటు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి ఇంచార్జ్ ఎ. శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు వి. విజయ్ చందర్, జిల్లా ఆయిల్ ఫెడ్ ఇంచార్జ్ సి. హెచ్. రాములు, అన్ని మండలాల గౌరవ ప్రజా ప్రతినిధులు, గౌరవ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, గౌరవ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు తో పాటు అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసీల్దారులు, ఐకేపీ సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, గ్రామీణ ఉపాధి హామీ %ూ్రూం%, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారులు, బిందు సేద్య ప్రతినిధులు మరియు అభ్యుదయ ఆయిల్ పామ్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం వద్ద గోదావరికి భారీగా వరద ఉధృతి

మహాదేవపూర్ (భూపాలపల్లి) జులై 10, (నిజం చెపుతాం) ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం త్రివేణి సంగమం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. మూడు రోజులుగా మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాలకు ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో త్రివేణి సంగమం పుష్కర ఘాట్ వద్ద జ్ఞానదీపాల వరకు వరద చేరింధి జ్ఞానదీపాలు వరదలో కొట్టుకుపోతాయాని దేవస్థాన అధికారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే 10.100 మీటర్ల చేరువలో ప్రవహిస్తున్న గోదావరి మరొక 3 మీటర్లు దాటితే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ వద్ద గోదావరి ఉధృతి బాగా పెరిగింది. ఇన్ఫ్లో5,25,090



క్యూసెక్కుల వరద రావడంతో 85/85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

# వనభోజనాలకెళ్లిన రామన్నగూడెం పెరక సంఘం

ఏటూరునాగారం(ములుగు) జులై10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం మండల కేంద్రంలోని రామన్నగూడెం గ్రామం గురువారం రోజున అడవితల్లి ఒడిలోకి ,అరణ్య దీవెనలకు పెరక కుల సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు జీడివాగు సమీపానికి వెళ్లారు. ఉరులోకి పెరక కులస్తులు ,కుటుంబ సమేతంగా చిన్న,పెద్ద,అందరూ వన భోజనాలకు వెళ్లి అడవి తల్లికి కొబ్బరికాయ,పసుపు, కుంకుమ సమర్పించి ,వర్షాలు అధికంగా పడాలని,పాడి పంటలు లాభ బాటలో పండాలని,పశు సంపద లాభాన్ని చేకూర్చాలని పూజలు చేసి కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన విందు భోజనాన్ని స్వీకరించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అధితిగా విచ్చేసిన దిడ్డి మోహన్ రావు జిల్లా పెరక సంఘం అధ్యక్షుడు కుటుంబానికి పెరక సంఘం ఆధ్వర్యంలోసన్మానించారు.ఈ పెరక సంఘం వన భోజనాలు విజయవంతం అవడంలో ప్రాతినిధ్యం వహించిన గ్రామ పెరక



సంఘం అధ్యక్షుడు ఆకుల లచ్చబాబు, కుల సంఘంకమిటీసభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు..

**- విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే కాకుండా సమాజ భాగస్వామ్యం అవసరం**
**- జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్**



మహదేవపూర్ (భూపాలపల్లి) జూలై 10,(నిజం చెపుతాం) మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ సందర్శించారు. అనంతరం దాతలు మల్లేశ్వరి మరియు ఎర్ర దివాకర్ లచే ఉచితంగా ఇవ్వబడిన టై మరియు బెల్టులను జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ రేపటి తరానికి ఉపయోగపడే జాతి రత్నాలను తీర్చిదిద్దడంలో ఒక ఉపాధ్యాయులు మాత్రమే కాకుండా, విద్యావేత్తలు, ప్రముఖులు ముందుకు రావాలని, సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఉపాధ్యాయులు విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడమే కాకుండా, కనీస సామర్థ్యాల సాధనకు కృషి చేయాలనీ తెలిపారు. పాఠశాల పరిసరాలను మరియు పాఠశాల పాత భవనాన్ని పరిశీలించి పరిశుభ్రత గురించి తగిన సూచనలు ఇచ్చారు. టై మరియు బెల్టుల వితరణకు చొరవ తీసుకున్న సీనియర్ ఉపాధ్యాయుడు పోతుగంటి అర్జున్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీయిబీ అసిస్టెంట్ సెక్రటరీ చల్లా కిషన్ రెడ్డి, ఉపాధ్యాయురాలు సునీత, కవిత, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు...

# ఎమ్మెల్యేకు సవాల్ విసిరిన లక్ష్మారెడ్డి



జడ్చర్ల జులై 10, (నిజం చెపుతాం) జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యక్తిగత ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తీవ్రంగా స్పందించారు. అనిరుధ్ రెడ్డి తమ సోదరి పేరిట రెండు ఎకరాల భూమి, పోలేపల్లి పారిశ్రామికవాడలో అకౌంట్లో డబ్బులు వచ్చాయన్న ఆరోపణలను ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. సిగ్నల్ గడ్డలో రహదారి ఆక్రమణ విమర్శలను ఖండిస్తూ.. తాము 50 ఫీట్ల దూరంలో నిర్మాణం చేపట్టామని, కొలతలు తీయడానికి సిద్ధమని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాల లో నోట్ బుక్స్ పంపిణీ

**- అంబేద్కర్ పూలే మహాజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న**


డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జూలై 10 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని చోక్లా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ప్రజాశక్తి రిపోర్టర్ ఆధ్వర్యంలో, చోక్లా తండ ,మండల పరిషత్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న, విద్యార్థిని,విద్యార్థులకు అంబేద్కర్ పూలే మహాజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చింత వెంకన్న, ప్రజాశక్తి రిపోర్టర్,నోట్ బుక్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో చోక్లా తండ స్కూల్ హెచ్ఎం జగన్, టీచర్ అరుణ , అంబేద్కర్ పూలే మహాజన సంఘం కమిటీ సభ్యులు చింత దిలీప్, గంగుల వెంకటేష్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించిన పురపాలిక చైర్ పర్సన్ కోనేటి పుష్పలత...



జడ్చర్ల జులై 10 (నిజం చెపుతాం) పురపాలిక పరిధిలోని 14వ వార్డు బక్క రాఘవులు కంపౌండ్ వీధిలో మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూపాయలు 4లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఈరోజు పురపాలక చైర్పర్సన్ కోనేటి పుష్పలత, వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక,కమిషనర్ లక్ష్మారెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.మున్సిపాలిటీలో అన్ని వార్డులలో సిసి రోడ్డు నిర్మాణాలు, డ్రైనేజీ నిర్మాణాల పనులు వేగంగా జరుగుతున్నాయని చైర్పర్సన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి,నాయకులు కోనేటి నరసింహులు,రా%శీ%మ్మోహన్, నాగిరెడ్డి,మచ్చల శీను,వెంకటస్వామి గౌడ్, వెంకటేష్,పరమటయ్య,,కోనేటి మురళి, శ్రీకాంత్, మోయిన్, బాలరాజు, శేఖర్,కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చీఫ్ సెక్రటరీ లేఖకి స్పందించిన.. పెద్దపల్లి కలెక్టర్ కొయ శ్రీహర్ష





రామగుండం జూలై 10, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లాలో ప్రోటోకాల్ అమలు కాకపోవడం పై, పెద్దపల్లి ఎంపీ వంశీ గడ్డం ఢిల్లీలోని చీఫ్ సెక్రటరీకి లేఖ రాయడంతో..జిల్లా పరిపాలనలో వేగవంతమైన చర్యలు చేపట్టారు.ఈ లేఖలో ఎం.పీ ప్రోటోకాల్ ఎందుకు పాటించబడటం లేదని ప్రశ్నిస్తూ..ఈ అంశంపై వ్రాతపూర్వక సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ లేఖకు స్పందించిన జిల్లా కలెక్టర్ కొయ శ్రీహర్ష గతంలో జరిగిన సంఘటనలను గుర్తు చేసుకొని,ఇకపై ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండేందుకు విభాగాల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# పోలీసు సారు... మాకు న్యాయం చేయండి

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జులై 10: భూపాలపల్లి ఓ ఇంటిని కొనుగోలు చేసి నివాసం ఉంటున్న కుటుంబానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పత్రిక సమావేశంలో గంగా కిషన్ లు వెల్లడించడం జరిగింది. పూర్తి వివరాల ప్రకారం.. గత కొద్ది రోజులుగా ఇంటి పక్కన వారు తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదని, అధికారులు మాకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు జరుపుల గంగ– కిషన్ లు కోరారు. జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తాము గత 20 సంవత్సరాల క్రితం కారల్ మర్బ్ కాలనీలో ఇల్లు కొనుగోలు చేసుకుని ఇక్కడే నివాసం వుంటున్నామని, మా ఇంటి పక్కన వున్న వ్యక్తి మా ఇంటి కి, పక్క ఇంటికి మధ్యలో వున్న మాకు చెందిన ఖాళీ స్థలంలో ఉన్న మిషన్ భగీరథ పైపులను కాల్చరన్నారు. మా స్థలంలో వున్న మా మామిడి చెట్టును వారే నరకడంతో వాళ్ళ ఇంటి పైనే పడి రేకుల పై పడటంతో మమ్మల్ని కారకులుగా చేస్తూ నానా ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇప్పటికే వారి పై పలుమార్లు స్టేషన్ లో పిర్యాదు చేశామన్నారు. కానీ ఇంకా తరచూ మమ్మల్ని భూమి గెట్టు విషయమై వేధింపులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై 100కు ఫిర్యాదు చేశామని, స్థానిక పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేసినా, కానీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వారి నుండి మా కుటుంబానికి ప్రాణహాని ఉందని అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు. కాగా ఈ విషయమై స్థానిక ఎస్పైని ఆంధ్రప్రభ ఫోన్లో వివరణ కోరగా నేడు విజిట్ చేసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# డఫ్ఫోడిల్స్ హై స్కూల్‌లో గురుపౌర్ణమి వేడుకలను శ్రద్ధాభక్తులతో ఘనంగా నిర్వహించిన ప్రిన్సిపల్ జుబేధఖాన్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 10(నిజం న్యూస్) డఫ్ఫోడిల్స్ హై స్కూల్‌లో గురుపౌర్ణమి వేడుకలు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి జుబేధ ఖాన్ గారి ఆధ్వర్యంలో ఈ వేడుకలు అద్భుతంగా సాగాయి.విద్యార్థులు గురువుల పాదాలకు పూజలు చేసి, తమ కృతజ్ఞతలు అర్పించారు.సాంస్కృతిక కార్యక్రమాలు, పద్య గానం, నృత్యాలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు గురువు గొప్పతనాన్ని చెప్పే ఉపన్యాసాలు, నైతిక విలువలపై ప్రసంగాలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.డఫ్ఫోడిల్స్ హై స్కూల్ లో జరిగిన గురుపౌర్ణమి వేడుకల సందర్భంగా, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి జుబేధా ఖాన్ గారు విద్యార్థులకు పునీతమైన సందేశం అందించారు."గురు అనేది కేవలం బోధించే వ్యక్తి కాదు, అజ్ఞానానికి చీకటి తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే దైవస్వరూపుడు," అని ఆమె స్పష్టం చేశారు.ఆమె తెలిపిన ప్రకారం %-%"గురువులు మనకు విద్యను మాత్రమే కాకుండా, జీవనపాఠాలను, మానవ విలువలను, నైతికతను బోధించేవారు. 'మాతా, పితా, గురు, దైవం' అన్న నానుడి ప్రకారం, గురువు స్థానం అతి పవిత్రమైనది.ఈ పవిత్ర గురుపౌర్ణమి రోజున మనకు మార్గదర్శకులైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఆధ్యాత్మిక గురువులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేయాలి. వారి బోధనలను మన జీవితం లో ఆచరించాలి. జ్ఞానం, వినయం, క్రమశిక్షణతో ముందుకు సాగాలి.చివరగా ఆమె "గురు బ్రహ్మ, గురు విష్ణు..." శ్లోకాన్ని ఉటంకిస్తూ,గురువులకు నమస్కరించడం ద్వారా మన జీవితం లో పాజిటివ్ మార్పులు వస్తాయని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం సాయిబాబా దేవాలయం లోఘనంగా గురుపౌర్ణమి వేడుకలు...

**- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయు దంపతులు..**

ఏటూరునాగారం(ములుగు) జులై10 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండల కేంద్రంలోని షిర్డీసాయి బాబా దేవాలయం లో గురువారం అంగ రంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరణ చేసి,సాయి బాబా ను దైవంగా కూడా కాకుండా, గురువుగా కూడా పూజించి, ఉదయం నుండి అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు దేవాలయం అర్చకులు ఎల్లాప్రగడ సూర్య నారాయణ శర్మ, భాను ప్రకాష్ శర్మ, కమిటీ ఛైర్మన్ పెండ్యాల ప్రభాకర్, సభ్యులుకలిసినిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు ,ఎసై రాజ్ కుమార్, ప్రొబేషనరి ఎసై కుమార్ విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.విచ్చేసిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏ ఎస్పీ దంపతులను మర్యాద పూర్వకంగా కమిటీ ధ్వర్యంలోసన్మానించారు.వారినిఅర్చకులుఆశీర్వదించారు.సాయి నాధుని ఆశీస్సులు ఎల్లా వేళలా ఉండాలని వారు ఈవిధంగా మొక్కు చెల్లించుకున్నారు.ఇదే కాకుండా మధ్యాహ్నం హారతి తర్వాత అన్నప్రసాద వితరణ కార్యక్రమంనిర్వహించారు.మధ్యాహ్నం భజన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికిగ్రామస్తులు,భక్తులు వర్షం లెక్క చేయకుండా 2000 వేల మంది పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. అంతేకాకుండా రాత్రి 6.30 ని.లకు దేవాలయం నుండి సాయి నాదున్ని పుర వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం,భజన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి వేళ వచ్చిన భక్తులకు అల్పాహారం కమిటీ ఏర్పాటు చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ దంపతులు, స్థానిక ఎసై రాజ్ కుమార్, ప్రొబేషనరి ఎసై కుమార్,చైర్మన్ పెండ్యాలప్రభాకర్,ఉపాధ్యక్షుడు బచ్చు.సతీష్, సహాయ కార్యదర్శి గంజి రమేష్,ఆలయ పర్య వేక్షకులు కడవెండి నరసింహ చారి,బచ్చు సత్యనారాయణ, వెలగందుల మాధవ్, తిరుపతి, మహిళ భక్తురాలు సమ్మక్క, సుశీల, స్వప్న ,మణుగూరు నుండి విచ్చేసిన మహిళా సేవకురాళ్లు,కమిటీ సభ్యులు,గ్రామస్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా..గురుపౌర్ణమి పర్వదిన%శీ% వేడుకలు





రామగుండం జులై 10, (నిజం న్యూస్) రామగుండం రైల్వేస్టేషన్ ఏరియాలో ని శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలొ గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా.. పాలాభిషేకం,పూజా కార్యక్రమాలను కన్నులపండుగ గా నిర్వహించడం జరిగింది.శ్రీ షీర్డి సాయిబాబా మందిర ఛైర్మన్,తాజా మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పర్యవేక్షణలొ..జరిగిన ఈ పూజా కార్యక్రమాలను పూజారి శ్రీరాంపెల్లి.శ్రీనివాస్ శర్మ నిర్వహించారు. భక్తులందరి చేత శ్రీసాయినాథనికి పాలాభిషేకం చేయించడం జరిగింది. భక్తులందరి ఓంసాయి! శ్రీసాయి!! జయజయసాయి!!! నామస్మరణతొ సాయి మందిరం ఆవరణ అంతయు ఆధ్యాత్మిక వాతావరణం నిండిపోయింది. అన్నప్రసాద వితరణ చేసారు.అనంతరం పూజారి శ్రీనివాస్ శర్మ ని భక్తులంతా సన్మానించారు. దాతలను కూడా సత్కరించారు.ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతూ...వర్షం వాతావరణం ఉన్నప్పటికీ,ఈ "గురుపౌర్ణమి పర్వదినం"నాడు భక్తులందరూ తరలి వచ్చి పాలాభిషేకం,ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని,శ్రీసాయినాథుని కృపకు పాత్రులైనందుకు ఆనందిస్తు,ఈ పవిత్ర పూజా కార్యక్రమాలను విజయవంతం చేనన భక్తులకు,సేవకులకు ధన్యవాదాలని" అన్నారు.ఈ కార్యక్రమంల కోరబోయిన సాంబయ్య,కె కె స్వామి,సిరికొండ కోటి, రంగు నాగులు,కలికోట సంతోష్ కుమార్,పవన్ సింగ్, బాధవత్ శివ, వీరాచారీ,డి.శ్రీలత, జి.శ్రీదేవి,పి.ఉమాలక్ష్మి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలి

**- డైరెక్టర్ ఫా గౌతమ్ పొట్రు**




రామగుండం జూలై 10, (నిజం న్యూస్)సమిష్టి కృషితో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని, సింగరేణి డైరెక్టర్ ఫా గౌతమ్ పోట్రు అన్నారు.గురువారం రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో.. పర్యటన సందర్భంగా జి.ఎం కార్యాలయంలో.. ఆర్జి 3 జిఎం నరేంద్ర సుధాకరరావు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాకనాగేశ్వరరావు తోపాటు,వివిధ గనుల విభాగాల అధిపతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా..రెండు ఏరియాల బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత రవాణా,ఉద్యోగుల సంక్షేమం,రిటైర్మెంట్ బెనిఫిట్లు,కారుణ్య నియామకాలు,ఉద్యోగుల పదోన్నతులు,క్రమశిక్షణా చర్యలు,భూసేకరణ తదితరవివరాలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో.. ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య,ఎస్ ఓ టు.జి.ఎం లు,బండిసత్యనారాయణ యం.రామ్మోహన్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు సిహెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్,ప్రవీణ్ వి ఫాటింగ్,విభాగాధిపతులు బి.వి.సత్యనారాయణ, చంద్రశేఖర్,కాశీవిశ్వేశ్వరరావు, సుదర్శనం,రాజారెడ్డి, రాజేంద్ర కుమార్,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,రాజేశ్వరి, శ్రీహరి,మేఘన,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన సదస్సు...






## - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి వి.రజని

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై10 (నిజం చెపుతాం)గురువారం కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామంలోనీ కస్తూర్బా గాంధీ విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ హైస్కూల్ విద్యార్థులకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని మాట్లాడుతూ. గురువులను దైవ సమానులుగా భావించాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన గ్రంథాలయమును ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులందరూ నూతన పుస్తక పఠనం చేయడం దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. పంచతంత్రం, బేతాళ విక్రమార్క, తెనాలి రామకృష్ణ వంటి పుస్తకాలను చదవడం వలన మానసిక ఉల్లాసంతో పాటు సమయస్ఫూర్తి జ్ఞానాన్ని కూడా పెంపొందించుకోవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఏర్పడిన న్యాయపరమైన సమస్యలను మరియు ఎవరైనా విద్యార్థులు చదువు మాని బాల కార్మికులుగా మారిన ఆ విషయాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకువచ్చే విధంగా లీగల్ లిటరసీ క్లబ్ ను ప్రారంభించి టీచర్ కోఆర్డినేటర్ గా ధనుంజయ్ గౌడ్ ను మరియు స్టూడెంట్ రేప్రెంసేటాటివ్ గా వేణు, శ్రీమాన్, విద్య, శ్రీవాణి ని విద్యార్థులను నియమించారు. కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కృష్ణయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీడీవోని సన్మానించిన పందెం సుఖేందర్ రెడ్డి...



ఏదుల మండలం రిపోర్టర్ జూలై 10 నిజం చెపుతాం ఏదుల మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ నందు కొత్తగా వచ్చిన ఎంపీడీవో ని సన్మానించిన పందెం సుఖేందర్ రెడ్డి. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల కన్వీనర్ ఎన్నిక




వెల్దండ (నిజం చెపుతాం ) జులై 10:అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వెల్దండ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్ ఆధ్వర్యంలో వెల్దండ నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. వెల్దండ మండల కన్వీనర్ గా రేణుకుంట్ల శ్రీకాంత్, మండలం కో కన్వీనర్ గా రేణుకుంట్ల శివచరణ్, %ూఖీణ% కన్వీనర్ గా కొమ్మగోని నాగరాజులను ఎన్నుకోవడం జరిగింది.

# మెగా పేరెంట్స్ టీచర్ సమావేశంలో పల్లం సరోజినీ

బాపట్ల( నిజం చెపుతాం )బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారి సూచనల మేరకు కొండు బొట్లపాలెం గ్రామం జడ్పీహెచ్ స్కూల్లో మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం లో పల్లం సరోజినీ జీవన్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు స్కూల్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సుభాని, ముఖ్య అతిథులుగా ఉమ్మారెడ్డి వెంకట రామారావు, విశిష్ఠాధితులుగా వులిసి శంకర్ రావు, భాస్కర్ రావు,చలమయ్య, బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నా మన శివన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం కొండలు, వాసు టీచర్స్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజకీయాలకు అతీతంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్ల, సన్న బియ్యంతో నాణ్యమైన భోజనము విద్యార్థులకు అందించిన మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని,మంత్రి నారా లోకేష్ బాబు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుల కొరతను గమనించి మెగాడిఎస్సి నిర్వహించడం, త్వరలోనే అవి పూర్తి చేయడం కూడా



అవుతుందని పల్లం సరోజిని జీవన్ తెలిపారు.విద్యార్థులు మంచిగా చదువుకొని గొప్ప వ్యక్తులుగా కావాలని ఉమ్మారెడ్డి వెంకట రామారావు ఆకాంక్షించారు. అలాగే టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండలు స్కూల్ డెవలప్మెంట్ ఫండ్ కింద కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

# కేంద్రానికి పంపాల్సిన గ్రామపంచాయతీల అభివృద్ధి సూచిక (పీ ఏ ఐ) వివరాలను పకడ్బందీగా పూర్తి చేయాలి





## - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 10 (నిజం చెపుతాం)గురువారం గ్రామ పంచాయతీల అభివృద్ధి సూచిక వివరాలు పంపే అంశంపై సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రానికి పంపాల్సిన గ్రామపంచాయతీల అభివృద్ధి సూచిక (పి ఎ ఐ) వివరాలను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీల వారీగా మొత్తం నిర్దేశించిన 9 విభాగాలలో పంచాయతీల అభివృద్ధికి సంబంధించి, 147 ఇండికేటర్స్ ను పూర్తి చేసి పంపించాలని సూచించారు. గ్రామస్థాయిలో అభివృద్ధికి సంబంధించిన147 ఇండికేటర్స్ వివరాలను సేకరించి ఎంపీడీవోల లాగిన్ ద్వారా పంపించాల్సి ఉంటుందని చెప్పారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, డీఈవో అబ్దుల్ ఘని, జిల్లా పంచాయతీ అధికారి రఘునాథ్, ముఖ్య ప్రణాళిక అధికారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోట్లరూపాయలు విలువ చేసే ఇనాం భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

ఆదోనిహొజూలైహొ10హొ(నిజం న్యూస్ ) డివిజన్‌హొపరిధిలో ఉన్న హొలగుంద గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ 365 సి1సి 2.35 సెంట్లు 365 సి3బి 0.52 కుహొెందిన భూమి చాలవాది ఇనాం గావుంది ఈ భూమిని అదే గ్రామానికి చెందిన బోయ మారెమ్మ అనే ఓ మహిళ తన పూర్వీకుల నుండి సంక్రమించిందని 365 సి1సి లో ఉన్న 1.52 సెంట్లు ఆన్లైన్ రికార్డుల్లో ఎక్కించుకుంది అలాగె .అదే సర్వే నెంబర్ లో మిగిలి ఉన్న 0.83 సెంట్లను మరియు 365 సి3బి లో ఉన్న 0.52 సెంట్ల భూమిని మాల నాగరాజు అనే వ్యక్తి అక్రమంగా ఆన్లైన్ లో ఎక్కించుకున్నట్లు సమాచారం అయితే హొలగుందలోహొఆ భూమి నేటికి బీడు భూమిగా ఉందని అభూమి నేడు కోట్ల రూపాయలు పలకడంతో గ్రామంలో ఉన్న ఓ పెద్దమనిషి కబ్జా చేసుకోవాలని కొంతమంది తన అనుచరులను ముందు పెట్టి ఓ సీనియర్ డాక్యుమెంట్ రైటర్ తో చేతులు కలిపిహొతప్పుడు అగ్రిమెంట్‌హొతయారు చేయించి కొందరుహొరెవెన్యూ అధికారులతో చేతులు కలిపిహొభూమి కబ్జాకు తెరలేపారని గ్రామంలో జోరుగా ప్రచారం జరుగుతోంది అయితే కొందరు అభూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని అభూమి ఎవరికి చెందినది కాదని అభూమి చలువాది సర్వీస్ ఇనాంగా ఉ




ందని దానిని ఎవరికి ఇవ్వకుండా కాపాడాలని గురువారం కొందరు వ్యక్తులు తహసీల్దార్ నిజామోద్దీన్ కు వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉ న్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేపట్టిహొఅన్యాక్రాంతానికి పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు అయితే నిజంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటా లేదా అన్నది వేచి చూడాలిహొ

# వెల్దండ మండల గిరిజన సంఘం ఆధ్వర్యంలో గంగ దారి మల్లేష్ కు ఘన సన్మానం...

వెల్దండ (నిజం చెపుతాం) జూలై 10: నాగర్ కర్నూల్ జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) నిర్వహించిన నాల్గవ మహాసభలో నాగర్ కర్నూల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మెట్రో దినపత్రిక జర్నలిస్ట్ గంగదారి మల్లేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం వెల్దండ మండల గిరిజన సంఘం నాయకులు మల్లేష్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్, నర్సింగ్ నాయక్, లోక్యా నాయక్ , సుధీర్ నాయక్, బక్కా నాయక్, గోపాల్ నాయక్, శ్రీను నాయక్, రాంజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మెగా పిటిఎం 2.0..



## - పిఠాపురం భాష్యం పాఠశాలలో

పిఠాపురం కాంసెన్సీ (నిజం రిపోర్టర్) జులై 10స్థానిక వైఎస్ఆర్ గార్డెన్స్ భాష్యం స్కూల్ పిఠాపురం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహించమన్న మెగా పిటిఎం 2.0 ను పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు మెగా పేరెంట్ టీచర్ మీట్ ఎజెండా ప్రకారం పేరెంట్స్ అందరికి ఆహ్వాన పత్రికలు అందించి కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు పాద పూజా కార్యక్రమం నిర్వహించారు తల్లిదండ్రులకు గురుపూజోత్సవం సందర్భంగా మొట్టమొదటి గురువులైన తల్లిదండ్రులను ఈ గురు పూజోత్సవం నాడు పూజించటం అనేది ఎంతో అద్భుతమైన అవకాశమని భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ పోలపర్తి వేణు అనారు ప్రైమరి %ఎ. వీ% శ్రీమతి అరుణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో తల్లిదండ్రుల దినోత్సవం నిర్వహించి తమ కు ఎల్లప్పుడు



శ్రేయోభిలాషులు గా ఉండే తమ పాఠశాల తల్లిదండ్రులకు వారి పిల్లల చే పాద పూజ చేయించడం తమ పాఠశాల అనవాయి అని అన్నారు" ఏక్ పెడ్ మాకే నామ్" అనే అంశం పై విద్యార్థుల తల్లుల చేత మొక్కలను నాటించి వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఇచ్చిన గ్రీన్ పాస్పోర్టులను తల్లులకు అందజేశారుఅలాగే తల్లిదండ్రులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించి సత్కరించారుపాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫోటో బూత్ నందు తల్లిదండ్రులు తమ పిల్లల తో కలసి ఫోటోలు దిగారు ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థుల సమగ్ర వికాసానికి అద్భుత వేదిక మెగా పేరెంట్స్ మీట్- ఎమ్మెల్యే కొండబాబు

కాకినాడ, జూలై 10 (నిజం ప్రతినిధి):స్థానిక జగన్నాధపురం ఎమ్. ఎస్. ఎన్. ఎయిడెడ్ జూనియర్ కళాశాల డిజిటల్ సెమినార్ హాల్ నందు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. విజయకుమారి అధ్యక్షతన గురువారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకూ "మెగా పేరెంట్స్ లెక్చరర్స్ మీట్" ఘనంగా నిర్వహించడమైనది.బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు కళాశాల నందు పేరెంట్స్, టీచర్స్ తో ఏర్పాటు చేసిన ఆత్మీయ మెగా పేరెంట్స్, లెక్చరర్స్ మీట్ కు ముఖ్యఅతిథిగా స్మార్ట్ సిటీ కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు విచ్చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ 'ప్రభుత్వ విద్యా సంస్థల పట్ల తల్లిదండ్రులలో విశ్వాసాన్ని పెంచుటకు, సాధారణ విద్యార్థులను అసాధారణ విద్యార్థులుగా మెరుగు పరిచి, వెలుగులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక చర్యగా ఎమ్మెల్యే కొండబాబు అభివర్ణించారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తు కు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విద్యా పరమైన ప్రోత్సాహకాలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే కొండబాబు తల్లిదండ్రులుకు సూచించారు.అనంతరం ఇంటర్ పూర్తి చేసిన కళాశాల విద్యార్థులకు ఒరిజినల్ మార్క్స్ లిస్ట్ ను ఎమ్మెల్యే చేతులు మీదుగా అందించడమైనది.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. విజయకుమారి తో కలసి అమ్మ పేరు మీద ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లులకు మొక్కలను ఎమ్మెల్యే కొండబాబు గారు పంపిణి చేశారు. తొలుత విద్యార్థులు వారి తల్లి దండ్రులుకు ఆహ్వానం పలికి, కళాశాలలో ఏర్పటు చేసిన ప్రత్యేక పాయింట్ నందు సెల్ఫీ విత్ పేరెంట్ నిర్వహించడమైనది. మెగా పేరెంట్స్ మీట్ కు ముందుగా గ్రూపుల వారీ గా పేరెంట్స్ తో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రగతి గురించి క్లాస్ టీచర్స్ చర్చించడమైనది.ఈ సందర్భంగా విద్యార్థుల



తల్లి దండ్రులుకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో భాగంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడమైనది. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లులకు పాదాభివందనం నిర్వహించగా, తల్లులు పిల్లలను ఆశీర్వదించడమైనది.అనంతరం ప్రిన్సిపాల్ శ్రీమతి విజయకుమారి కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. కళాశాల షైనింగ్ స్టార్స్ గా ప్రకటించబడిన కాలేజీ టాపర్స్, తల్లులచే ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ మెగా పేరెంట్స్ మీట్ కు ప్రత్యేక అతిథులుగా, రిసోర్స్ పర్సన్స్ గా ప్రముఖ సైకాలజిస్ట్ ఆకుల రమ్య శిరీష, పూర్వ విద్యార్థి, ఎం ఎస్ ఎన్ చార్టీస్ ట్రస్ట్ బోర్డు మెంబర్ పొన్నమండ విజయకుమార్, ఇస్రో విశ్రాంత సైంటిస్ట్ యాళ్ల శివప్రసాద్ లు పాల్గొని తల్లిదండ్రులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడమైనది. చదువు మాత్రమే విలువైన ఆస్తి అని, క్రమశిక్షణ, నైతిక విలువలుతో విద్యార్థుల ఉ న్నతికి సహకరించవలసిందిగా తల్లిదండ్రులకు సూచించడమైనది.అతిథులుగా 23 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ గెద్దం పూర్ణ చంద్ర శేఖర్,మల్లిఖార్జున రావు, వీర లక్ష్మి, శ్రీదేవి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి కళ్యాణి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరింత సేవలు చేయాలి



**- సివిల్ సప్లై చైర్మన్ తోట సుధీర్**
**- ఘనంగా జనసేన నేత తలాటం జన్మదిన వేడుకలు...**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు )జూలై 10: జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తలాటం సత్య జన్మదిన వేడుకలు కాకినాడ నగరంలో ఘనంగా నిర్వహించారు. గురువారం కాకినాడలోని నూకాలమ్మ తల్లి గుడి వద్ద తలాటం స్వగృహంలో ఆయన జన్మదిన వేడుకలను జనసేన పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అతని జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పౌరసరఫరాల రాష్ట్ర చైర్మన్ తోట సుదీర్ ముఖ్య అతిథిగా హాజరై సత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలాటం పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో క్రమశిక్షణతో పని చేస్తూ కీలకపాత్ర పోషించారని చెప్పారు. కష్టపడిన కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు ఉంటుందని చెప్పారు. తలాటం మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని సుధీర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తలాటం సత్య మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి ఎంతోమంది స్వయంగాను వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తలాటం సత్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జనసేన నాయకులు దుగ్గన బాబ్జి, ఆకుల శ్రీనివాస్, చోడిశెట్టి శ్రీమన్నారాయణ, నీలపల్లి కామరాజు, బడే కృష్ణ, చెన్నంశెట్టి భవాని, ఆట్ల సత్యనారాయణ, బండి సత్యనారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ సెజ్లో శ్రీ సిటీ తరహా అభివృద్ధి



**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్....**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)జూలై 10:- కాకినాడ ప్రాంతంలో మరెన్నో పరిశ్రమలు వస్తాయని అలాగే అక్కడ శ్రీ సిటీ తరహాలో మరింత అభివృద్ధి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో నిధులను మంజూరు చేసి అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ఎనలేని సహాయం అందిస్తోందని మాధవ్ చెప్పారు. గురువారం గురుపౌర్ణమి సందర్భంగా ఆయన నగరంలో ఉన్న పలువురిని కలిసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేత పైడా బావన ప్రసాద్ స్వగృహంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ గురు పౌర్ణమి సందర్భంగా పెద్దలను గౌరవించుకునేలా రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రం పిలుపుపై కార్యక్రమాలను చేపట్టామన్నారు. రాష్ట్రంలో పోలవరం ప్రాజెక్టుకు 13 వేల కోట్లు, అమరావతికి 15 వేల కోట్లు విశాఖ ఉక్కు కర్మారానికి 11440 కోట్ల ప్యాకేజీ అందించామన్నారు. అలాగే విశాఖ బి కాకినాడ కారిడార్, విశాఖబి చెన్నై కారిడార్, సాగరమాల వంటి ప్రాజెక్టులను కేంద్రం రాష్ట్రంలో చేపడుతుందన్నారు. ప్రతీ జిల్లాలో ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి దానికి ఒక ఆసుపత్రి అనుసంధానం చేస్తామని చెప్పారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు పేరుతో కేంద్రంలో జమిలి ఎన్నికలను నిర్వహించేందుకు కమిటీ నియమించామని ఆ నివేదికొచ్చిన తర్వాత పూర్తి నిర్ణయం తీసుకుంటామని మాధవ్ చెప్పారు. ఆయా రంగాల్లో ఉన్న స్థానిక నాయకుల్ని చేర్చుకొని పార్టీని బలోపేతం చేస్తామని మాధవ్ అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు, సీనియర్ నాయకులు పైడా కృష్ణమోహన్, వేటుకూరి సూర్యనారాయణరాజు, ఎనిమిరెడ్డి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు

# ఒకే చంద్రుడు.. భారత్‌లో గురు పౌర్ణమి, అమెరికాలో 'బక్ మూన్'!

ఆకాశంలో ప్రకాశవంతంగా వెలిగే పౌర్ణమి చంద్రుడు ఒక్కడే. కానీ, దాన్ని చూసి స్ఫూర్తి పొందే విధానాలు, జరుపుకునే పండుగలు మాత్రం ప్రపంచవ్యాప్తంగా విభిన్నంగా ఉంటాయి. దీనికి చక్కటి ఉదాహరణ ఆషాఢ మాసంలో వచ్చే పౌర్ణమి. భారతదేశంలో అత్యంత పవిత్రంగా భావించే 'గురు పౌర్ణమి'గా జరుపుకునే ఇదే రోజున, ఉత్తర అమెరికాలోని కొన్ని ఆదిమవాసి తెగలు ఇదే పున్నమిని 'బక్ మూన్' అని పిలుస్తాయి. ఒకే ఖగోళ అంశానికి రెండు విభిన్న సంస్కృతులలో ఎంతటి ప్రాధాన్యతను సంతరించుకుందో ఈ వేడుకలు తెలియజేస్తాయి.హిందూ సంప్రదాయంలో ఆషాఢ పౌర్ణమికి విశేషమైన స్థానం ఉంది. తమ జీవితాల్లో అజ్ఞానమనే చీకటిని తొలగించి, విజ్ఞానమనే వెలుగును ప్రసాదించిన గురువులకు కృతజ్ఞతలు తెలిపే పవిత్రమైన రోజుగా దీనిని భావిస్తారు. ఈ రోజును 'వ్యాస పౌర్ణమి' అని కూడా అంటారు. వేదాలను విభజించి, మహాభారతం, భాగవతం వంటి పురాణాలను మానవాళికి అందించిన వేదవ్యాస మహర్షి ఈ రోజే జన్మించారని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఈ రోజున గురువులను వ్యాస భగవానుడి స్వరూపంగా భావించి పూజిస్తారు.

# మెగా పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్లో విద్యార్థులతో విద్య యొక్క ప్రాముఖ్యతను చెబుతున్న బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల( నిజం చెపుతాం )ఆంధ్రప్రదేశ్ లో విద్యాప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నేడు మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా బాపట్ల పట్టణంలోని సరస్వతి మెమోరియల్ బాలికల పాఠశాలలో మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ :- మాతృ దేవో భవ... అమ్మ అంటే రెండు అక్షరాలు కాదు... కనిపించే దేవత. అమ్మ అంటే ధైర్యం. మనకి నడక నేర్పేది అమ్మ, మనకి బాధ్యత నేర్పేది అమ్మ. మన భవిష్యత్తు కోసం జీవితాన్ని త్యాగం చేసింది అమ్మ. ఇక్కడ ఉన్న తల్లులు అందరికి వందనం. అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు అన్నారు. పేదరికం నుండి బయటకు తెచ్చే ఒకే ఒక్క ఆయుధం విద్య అని నేను బలంగా నమ్ముతాను. రాష్ట్ర ప్రభుత్వ చరిత్రలో ఈ రకంగా మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ ని చేసినటువంటి ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికి మాత్రమే చెల్లుతుందని అన్నారు. ఈ సమావేశం ద్వారా పిల్లల తాలూకా అభ్యసన సామర్థ్యాలను తల్లిదండ్రులకి తెలియజేయడంతో పాటు తల్లితండ్రుల సలహాలు సూచనలు గ్రహించడం ద్వారా పాఠశాలలను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలి అనేటువంటి దృక్పథంతో ధృఢ సంకల్పంతో ఈ మెగా పేరెంట్ - టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా తరగతికి ఒక ఉపాధ్యాయుడు అనేటువంటి విధానం ద్వారా ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేస్తోందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఇచ్చేటువంటి పుస్తకాలు బ్యాగులు షూస్, బెల్టులు వీటిపై ఏ రాజకీయ నాయకుడు ఫోటో లేకుండా గురువులందరికీ మార్గదర్శకుడు అయినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణ గారి పేరుతో కిట్లు అందించడం ద్వారా నేటి బాలలైనటువంటి రేపటి పౌరులలో ఒక సర్వేపల్లి రాధాకృష్ణ గారి గూర్చి తెలియజేయడం జరుగుతోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వవిద్యను తయారుచేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం అందుకే పుస్తకాలు, యూనిఫాంలు, షూలు నాణ్యమైనవి ఇచ్చాం. మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరిస్తే ఎటువంటి ఆర్థిక భారం ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తుంది కూటమి ప్రభుత్వం. ఉపాధ్యాయులు ఎంత చెప్పినా, పిల్లలు ఇంటికి వెళ్లిన తర్వాత తల్లి - దండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి. పిల్లలకి ఈ రోజు స్కూల్లో ఏం పాఠాలు చెప్పారు, హోంవర్క్ చేసారా,లేదా అనేది గమనించాలి. జీవితంలో ఎల్లప్పుడూ కష్టతరమైన మార్గాన్నే ఎంచుకోండి. చిన్నచిన్న విషయాలకే విద్యార్థులు కుంగిపోకూడదు. ఎన్ని కష్టాలు ఎదురైనా జీవితంలో లక్ష్యసాధనకు ముందుకు సాగాలి. ఒక సబ్జెక్టులో ఫెయిలయ్యారని పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆ ఫెయిల్యూర్ మనలో కసి, పట్టుదల పెంచాలికానీ,అధైర్యపడకూడదు. అదేవిధంగా అత్యాధునిక



సదుపాయాలతో పాఠశాల విద్యను మరింత బలోపేతం చేసి ఉచిత విద్యను అందించడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కూడా కృషి చేస్తుందని అన్నారు. గౌరవ ప్రధాని నరేంద్ర మోడీజీ ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మపేరుతో ఒక మొక్క నాటాలని) సుమారు 45 లక్షల మంది విద్యార్థులతో మొక్కలు నటించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో భాగంగా ఎమ్మెల్యే గారు విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మోడరన్ లో ఘనంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)..చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 10..నిజం చెపుతాం న్యూస్... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ.... విద్యార్థులకు తల్లిదండ్రులు మొదటి గురువులని, ఉపాధ్యాయులు విద్యార్థులకు రెండవ తల్లిదండ్రులు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో విద్యార్థులకు మంచి భవిష్యత్ అందిచాలని సూచించారు. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ....గురుపౌర్ణమి రోజున రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇంటర్ ప్రిన్సిపాల్ సి.హెచ్.రాజేష్ మాట్లాడుతూ.... ఇటువంటి సమావేశాల వల్ల విద్యార్థుల పురోభివృద్ధి గణనీయంగా పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను




ఆత్మీయంగా సత్కరించారు. పట్టణ ప్రముఖుల ఆధ్వర్యంలో గురు పౌర్ణమి సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావుని తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీని సందడిగా నిర్వహించారు. పండుగ వాతావరణం



లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష సంఖ్యలో పేరెంట్స్ హాజరయ్యారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్స్ కె. సాయిరాం చౌదరి,ఎ. రమాదేవి, ఆర్. ఉమాదేవి, హెచ్. ఎం. చిట్టిబాబు, ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ శ్రీనివాస్, మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జాతీయ మత్స్య రైతుల దినోత్సవం

కాకినాడ, జూలై 10 (నిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం అందించు వివిధ పథకాలను మత్స్య రైతులు, మత్స్య సహకార సంఘాల సభ్యులు వినియోగించుకుని మరింత అభివృద్ధి చెంది సుస్థిర అభివృద్ధికి సాధించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా సముద్రంలో చేపల వేట చేయు మత్స్యకారులకు సమాచారం చేరవేత మరియు విపత్తులలో సహాయ సహకారాలు మరియు రక్షణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇటీవల కాలంలో ట్రాన్స్ పాండర్లను 100 శాతం సబ్సిడితో అందజేయడం జరిగిందని ప్రభుత్వానికి మత్స్యకారుల మరియు మత్స్య రైతుల అభివృద్ధిపై ధ్రుడమైన నమ్మకం మరియు ప్రణాళిక ఉందని అందుకు తగు విధమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆక్వా రైతులకు ఆక్వా జోన్లు ఏర్పాటు చేసి ఒక యూనిట్ రూ.1.50 పైసలకు సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని ఇందువలన రైతుకు ఒక హెక్టార్కు ఒక నెలకు సుమారు 22 వేల రూపాయలు సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఆక్వా రైతులు పర్యావరణ స్నేహపూర్వక సాగు చేయాలని సూచించారు. అలాగే వినియోగదారులను సంతృప్తిపరిచే విధంగా ఆక్వా ఉత్పత్తులు ఉంటే డొమెస్టిక్ మార్కెట్ పుంజుకోవడానికి ఎక్కువ అవకాశం ఉంటుందని తద్వారా విదేశీయగుమతులపై ఆధారపడుట తగ్గుతుందని తెలిపారు. ఆక్వా రైతులు బాధ్యతాయుతమైన ఆక్వా సాగు చేస్తూ ఆంధ్రప్రదేశ్ రొయ్యలుకు గల అంతర్జాతీయ గుర్తింపు మరింత మెరుగుపడేలా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం ట్రేసబులిటీ ప్రక్రియ ద్వారా ఆక్వా చెరువులను డిజిటలైజేషన్ చేయుట ద్వారా మన ఉత్పత్తులకు తగిన అంతర్జాతీయ మార్కెట్ ఉండేలాగా చర్యలు తీసుకొనుట జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ద్వారా ఆక్వా చెరువులు యాంత్రికరణకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందించుటకు అన్ని రకాల చర్యలు తీసుకొనుట ద్వారా ఆక్వా రైతులకు ఉత్పత్తి వ్యయం తగ్గించే దిశగా ప్రభుత్వం ఆలోచనలు చేస్తుందని తెలిపారు. ఆక్వా రైతులకు కరెంట్ సబ్సిడీతో పాటు వివిధ పరికరాలు మరియు ప్రోత్సాహకాలు ఇవ్వడానికి కార్యాచరణ ప్రణాళికను గౌరవ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రచిస్తున్నారని త్వరలోనే అవన్నీ ముందుకు తీసుకొచ్చి మరింత సుస్థిరాభివృద్ధి సాధించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలియజేశారు. మత్స్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డా. ఎస్. అంజలి గారు మాట్లాడుతూ చేపలపై ప్రేరేపిత




ప్రజననము ద్వారా విస్తృత ప్రయోగాలు చేసిన హీరాలాల్ చౌదరి మరియు అల్కుహిని వారి యొక్క సేవలను స్మరించుకుంటూ సుస్థిర అభివృద్ధి సాధించడానికి మత్స్య పరిశ్రమలోని అన్ని రంగాలకు చెందిన వారిని కలుపుకుంటూ ఆక్వారంగాన్ని మరియు మత్స్య పరిశ్రమని ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో జాతీయ మత్స్యరైతు దినోత్సవంగా దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మత్స్య పరిశ్రమ ద్వారా సాధించడానికి అందరూ కలిసి రావాలని, రాష్ట్ర అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ గా ఆక్వారంగాన్నిగుర్తించి నీలి విప్లవము ద్వారా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు మరియు ఎఫ్.ఎఫ్.పి.ఓ. ల ఏర్పాటు, ఆక్వా క్లస్టర్ల ఏర్పాటు, కాలుష్యం లేకుండా ఆక్వా కల్చర్ చేయడానికి ఐ.ఓ.టి. టెక్నాలజీని ఉపయోగించుకుని నూతన పరికరాలను, చెరువులలో ఏర్పాటు చేయడం ద్వారా ఉత్పత్తికి ఇతోదికంగా తోడ్పడుతుందని తెలిపారు. రైతులు మరింత ఉత్పత్తి సాధించడానికి ఉపయోగపడుతుందని యూఎస్ఏ ఫుడ్ సేఫ్టీ మేనేజ్మెంట్ యాక్ట్ సర్టిఫికేషన్ కోసం త్వరలో చర్యలు తీసుకుంటామని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా గ్లోబల్ మార్కెట్ ని అందిపుచ్చుకునే విధంగా మన ఆక్వా రైతులు ముందుకు వెళ్ళుటకు రాష్ట్ర ప్రభుత్వం కృత నిత్యంతో పని చేస్తుందని తెలియజేశారు.ఆక్వారంగంలో సుస్థిర సాగు చేయుచున్న రైతులను జాతీయ మత్స్య రైతు దినోత్సవం సందర్భంగా సన్మానించుకోవడం జరిగింది. పెదపూడికి చెందిన ఏ.వీ.ఎస్.ఎస్.ఎన్.వి. చౌదరి గారిని, కాజులూరుకి చెందిన యాళ్ల రవికుమార్ గారిని, గురజనాపల్లికి చెందిన శ్రీ పప్పినీటి కృష్ణ గారిని మరియు తాళ్లరేవు కోరంగికి చెందిన శ్రీ చల్లా వెంకటేశ్వరరావు గారిని సన్మానించి




మెమొంటోలను అందజేయడం జరిగింది మరియు ఫిషర్మెన్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులయిన ఏలేశ్వరంనకు చెందిన పొట్లూరి వీర గణపతి మరియు తునికి చెందిన కంబాల రమణలను సన్మానించడం జరిగినదిసన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తాము అనేక వ్యయప్రయాసలకోర్చి ఆక్వా రంగంలో నిలదొక్కు కున్నామని ఈ సన్మానం ద్వారా మా బాధ్యత మరింత పెరిగిందని ఈ రంగంలో సుస్థిర ఉత్పాదకతను సాధించడానికి తోడ్పడగల వారమని తమ హర్షాతిరేకాలను తెలియజేశారు.జిల్లా మత్స్యశాఖ అధికారి, శ్రీ వి. కృష్ణారావు గారు మాట్లాడుతూ హిరాలాల్ చౌదరి గారు ప్రవేశపెట్టిన ప్రేరేపిత ప్రజనన ప్రయోగాల దగ్గర నుండి నేటి ఆక్వా రైతులు చేస్తున్న ఆధునిక వ్యవసాయ పద్ధతులు వరకు మత్స్యశాఖ మత్స్య రైతులకు మరియు ఆక్వా రంగానికి టెక్నాలజీ ట్రాన్స్ఫర్ ద్వారా ఇతోతికంగా సాయంచేస్తూ మత్స్య పరిశ్రమను ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను అందిపుచ్చుకుని ఆక్వా రైతులు మరింత అభివృద్ధి సాధించాలని కోరారు. తాళ్ళరేవులో ఆక్వా రైతుల కోసం ఆక్వా ల్యాబ్ ఏర్పాటు చేయడం కోసం ప్రణాళికలు తయారు చేస్తున్నామని క్రీక్ ఆధారిత క్లస్టర్ ఫార్మింగ్ ద్వారా ఆక్వా రంగంలో సుస్థిర ఉత్పత్తులు సాధించి ఉత్పాదికతను సాధించుటకు కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. నాక్సా, సీఈఓ కొంగలం మాట్లాడుతూ సఫారీ సర్టిఫికేషన్ పొందిన హేచరీల నుండి రొయ్య విత్తనాలను తెచ్చుకొను ఎస్సీ, ఎస్టీ ఆక్వా రైతులకు ప్రత్యేక సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని పథకాన్ని వినియోగించుకుని రైతులు ఆర్థిక ప్రయోజనాలు పొందగలరని తెలిపారు.

# ఘనంగా బడి పండుగ...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూలై 10 :- స్థానిక ఒకటవ డివిజన్ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలలో మెగా తల్లిదండ్రుల- విద్యార్థుల - ఉపాధ్యాయుల సంయుక్త సమావేశం గురువారం ఒక



పండుగ వాతావరణం లో ఘనంగా జరిగింది . పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుబ్బారావు మాట్లాడుతూ విద్యారంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పేందుకు గాను తల్లిదండ్రులు, విద్యార్థులతో ఉపాధ్యాయుల సమావేశం జరుగుతుందన్నారు. అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ గిన్నిస్ బుక్ రికార్డు దిశగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థుల- తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల సమావేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. సచివాలయ కార్యదర్శి ఉష మాట్లాడుతూ బాల్య దశలోనే పిల్లలకు కష్టం, శ్రమ, నిజాయితీ వంటి నైతిక విలువలు నేర్పాలని అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ బడి నుంచి బయటికి వెళ్లిన విద్యార్థి సమాజంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా బతకగలిగే సామర్థ్యాన్ని ఇటు ఉపాధ్యాయులు అటు తల్లిదండ్రులు అందివ్వాలి అని అన్నారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు వారు ఆడుకోవడానికి తగిన సమయాన్ని ఇవ్వాలని తెలిపారు. మహిళా సంరక్షణ అధికారి వల్లీ దేవి సైబర్ నేరాలను వివరించారు. విద్యా కమిటీ చైర్మన్ ఎం. వీరబాబు, గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు తదితరులు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గురు పౌర్ణమిని పురస్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ సుబ్బారావును అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం సహపంక్తి భోజనం జరిగింది. ఉపాధ్యాయులు సిహెచ్ సుబ్బారావు హెచ్ఎం, డి సిరిజ, ఎల్ నిలవేణి, ఎస్ శాంతి కుమారి, సిహెచ్ లావణ్య రజిత, మరియు విట్నెస్ ప్రసాద్ నాయుడు, సుబ్బారావు, ఉషా మాధవి, వల్లి దేవి, చైర్మన్ వీరబాబు, జ్యోతి, సాయి వీర వెంకటలక్ష్మి, రమా, కిరణ్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మెగా పీటీఎం కార్యక్రమం చక్కని వేదిక..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**







కాకినాడ జూలై 10 (నిజం ప్రతినిధి):విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మెగా పీటీఎం కార్యక్రమం చక్కని వేదికని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. కాకినాడ పట్టణంలోని పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న మెగా పీటీఎం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు. పీఆర్ జూనియర్ కళాశాలకు చెందిన నవ్యదిపిక గీసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చిత్ర పటాన్ని ఈ సందర్భంగా ఆయనకు అందజేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడ పట్టణంలో అతి పురాతనమైన కళాశాలలో పీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒకటని, కాకినాడ పట్టణంలో చాలా ప్రైవేటు కళాశాల ఉన్నప్పటికీ ఈ కళాశాలలో సుమారుగా 1300 మంది విద్యార్థులు చదవడం గొప్ప శుభ పరిణామం అని ఆయన తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెగా పీటీఎం 2.0 కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా, వినూత్నంగా నేడు నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా మెగా తల్లిదండ్రుల - ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా జరిగుతున్నాయన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు మెగా పీటీఎం కార్యక్రమం చక్కని వేదికని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల విద్య, ఆరోగ్యం ఇతర అంశాలను ఉపాధ్యాయులతో కలిసి కూర్చుని చర్చించుకునేందుకు చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లితండ్రి సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలతో నేరుగా మాట్లాడడం ద్వారా వాళ్ళ యొక్క వ్యక్తిత్వం, అభిరుచులు, అలవాట్లు తెలుసుకోవచ్చాన్నారు. చాలా మంది విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుని చెడు సహావాసాలు, ముత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు ఇవ్వడం ద్వారా పాడు చేసుకుంటున్నారన్నారు. ఇటువంటి వాటికి తమ పిల్లలు దూరంగా ఉండేలా చూడాలని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ సూచించారు. చెడు అలవాటులను నివారించడానికి ఇదే చక్కని అవకాశమని సినిమాల్లో చూపించే వాటికి వాస్తవ జీవితానికి చాలా వ్యత్యాసం ఉందని ఆయన తెలిపారు. పచ్చదనం, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి విద్యార్థి తమ తల్లి పేరునా ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాకినాడ రూరల్ మండలం తూరంగి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, తాళ్ళరేవు మండలం తాళ్ళరేవులోని శ్రీమతి నామ వెంకయ్యమ్మ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మెగా తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. తాళ్లరేవు జడ్పీహెచ్ స్కూల్లో విద్యార్థులకు తల్లిదండ్రులకు సిద్ధం చేసిన భోజనం నాణ్యతను పరిశీలించి అధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాధికారి ఐ.శారాద, డిప్యూటీ డీఈవో ఎన్. వెంకటరావు, కాకినాడ రూరల్, తాళ్ళరేవు మండలాల ఎంఈఓలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

**- సనాతన ధర్మసారథులు విద్యార్థులే.**
**- డాక్టర్ అడ్డాల**









కాకినాడ, జూలై 10 (నిజం ప్రతినిధి):స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలుఅత్యంత ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆషాఢ శుద్ధ పౌర్ణమి, వ్యాస పౌర్ణమి అని కూడా అంటారు. ఈరోజు గురువుల్ని గౌరవించి పూజించడం మన సంప్రదాయం అని అన్నారుఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థనా గీతంతో ప్రారంభమైంది. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన కాంతులు వెలిగించే గురువులను స్మరిస్తూ వారి బాటలో నడవాలని అన్నారు. తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులదేనని అన్నారు. తల్లిదండ్రులకు సేవ చేస్తూ వారి మనసెరిగి ప్రవర్తించడం మహద్భాగ్యం అని తెలిపారు. సనాతన ధర్మ సారథులు నేటి విద్యార్థులు లేనని తెలిపారు.మన సంస్కృతి సాంప్రదాయ పద్ధతులలో ఈ కార్యక్రమం నిర్వహించిన తీరు మన సనాతన ధర్మ పరిరక్షణ పట్ల భాద్యత తెలిపేలా ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ గురుపౌర్ణిమ ప్రాశస్త్యాన్ని తెలియజేసి, గురు భక్తి వలన కలిగే సమున్నత స్థానాన్ని వివరించారు. ఈ సందర్భంగా భగవాన్ వ్యాస ప్రణీత రచనలను విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన " శ్రీ రామాయణ,భారత, భాగవతాల లో వ్యక్తిత్వ వికాస కథలు, భగవద్గీత శ్లోకాల" పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నలమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జ్ మూర్తి, ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు శాఖాధిపతి టి తేజేశ్వరరావు పాల్గొన్నారు.

# నల్లబండగూడెం శ్రీ సాయి మందిరంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



కోదాడ రూరల్ జులై 10 ( నిజం చెపుతాం న్యూస్) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం శ్రీ సాయి మందిరంలో దేవాలయ ట్రస్ట్ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ నారాయణ రెడ్డి, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటిరామారావు ,మాజీ ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా స్వామివారికి దేవాలయంలో తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు,అర్చనలు, హారతి నివేదన, తీరొక్క పూలతో అలంకరణ, హారతి నివేదన, పల్లకి సేవ, వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కనుల పండువగ నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు సుమారు పదివేల మంది భక్తులకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, గ్రామ పెద్దలు అలసకాని శరభయ్య, ముంద్రా రంగారావు, ఏ. శ్రీనివాసరావు, ముంద్రా శివరామకృష్ణ , ఎం. రామకృష్ణ ,ఆదినారాయణ ,ఎన్. వెంకటేశ్వర్లు ఎం. నర్సింగరావు, బొల్లు రాంబాబు, ముంద్రా రమేష్ పూర్ణయ్య,సుందర్రావు ,భాస్కర్ రావు , విశ్వేశ్వరరావు, సుధాకర్ రామారావు, వేలాదిమంది మహిళా భక్తులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన సాయి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ఆంధ్ర షిరిడిసాయి మందిర్లో గురు పౌర్ణమి వేడుకలు

**- బాబావారిని దర్శించుకోవడం కోసం పోటెత్తిన భక్తులతో కిక్కిరిసిన ఆలయం**

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జూలై 10 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఆంధ్ర షిరిడిగా పేరుగాంచిన సాయిబాబా వారి ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.సాయిబాబా వారి ఆలయంలో తెల్లవారుజాము నుండి విశేష పూజలు, గణపతి హోమం,దత్తాత్రేయ హోమం, ధునిపూజ, శ్రీ సాయిబాబా వారికి దత్తాత్రేయ స్వామి వారికి శ్రీ చక్ర అమ్మవారికి మహాన్యాస రుద్రాభిషేకం,లక్ష పత్రి పూజ అమ్మవారికి నవావరణార్చన మరియు కుంకుమార్చనజరిగాయి.ఉదయం 7 గంటల నుండి11వరకు బాబావారి మూలవిరాట్ భక్తులు స్వయంగా తమ చేతులతో పాలాభిషేకం చేసుకున్నారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు, ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు బాబావారిని దర్శించుకున్నారు. ఆషాడ మాసం,గురు పౌర్ణమి,గురువారం కావడంతో సాయినాధుని దర్శనార్థం జిల్లా నలుమూలాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది సుమారు కిలోమీటర్ల మేర క్యూ లైన్ లో వేచి ఉండి మండుటెండను సైతం లెక్కచేయకుండా బాబా వారిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. వచ్చిన భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.ఉదయం 11 గంటల నుండి మహాఅన్నప్రసాద వితరణ జరిగింది మధ్యాహ్నం రెండు గంటలకు బలభద్రపురవీధులలో స్వామివారి పల్లకీ మహోత్సవంతో భక్తులందరికీ దర్శనమిచ్చాడు.ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరగడానికి సహకరించిన పోలీస్ వారికి,భక్తులకు, గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు, మీడియా మిత్రులకు ఆలయ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల పురుషోత్తం రెడ్డి మరియు ఆలయ కమిటీ వారు ధన్యవాదాలు తెలియజేశారు



# వికలాంగ,వృద్ధుల, వితంతుల,ఆసరా పెన్షన్ ల పెంపు పోరాటాన్ని ఉధృతం చేస్తాం

**- బోయ లింగస్వామి మాదిగఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి**

చౌటుప్పల్,జులై 10(నిజం చెపుతాం):ఈనెల 17 న వికలాంగుల హక్కుల పోరాట సమితి(వి ఎచ్ పి యస్), మ్మార్పీఎస్,ఎంఎస్పి,చౌటుప్పల్ మండల స్థాయి సదస్సు వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో నిర్వహించనున్నమని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ ఓక ప్రకటనలో తెలిపారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మార్పీస్,వికలాంగుల హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ఇంచార్జ్బిర్రు మహేందర్ మాదిగ,వీ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ధరణికోట నరసింహ, ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ,ఎం ఎస్ పి, జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ,లు హాజరవుతున్నారు కావున చౌటుప్పల్ మండల పరిధి గ్రామాల్లో ఉన్న వృద్ధులు వితంతువులు వికలాంగులు అధిక సంఖ్యలు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుతున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట



సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి.ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/-,ఇతర ఆసరా పెన్షన్లు 4000/-,తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/-లు వెంటనే ఇవ్వాలి.హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించని యెడలవీ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో రాష్ట్రంలో వికలాంగులందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు.

# పవన్ కల్యాణ్, బాలకృష్ణ బెట్టింగ్ యాప్ లు ప్రమోట్ చేశారు: కేఏ పాల్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణలను లక్ష్యంగా చేసుకుని ప్రజాశాంతి పార్టీ అధినేత కేఏ పాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పవన్, బాలకృష్ణ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేశారని ఆరోపించిన ఆయన, వారిపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేఏ పాల్ మాట్లాడుతూ, "పవన్ కల్యాణ్, ఆయన సోదరులు, బాలకృష్ణ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయలేదా?" అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో పొత్తులో ఉన్నందునే వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు.